WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినప

Telangana

హైదరాబాద్
సోమవారం, 24 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karimnagar

సంపుటి: 16 | సంచిక: 54
పేజీలు: 08 | వెల: రూ.2:00



## స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణ

ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

యాదగిరిగుట్ట ఆలయానికి ఉత్సవ శోభ


# యాదాద్రీశుడికి స్వర్ణ విమాన గోపురం

శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని ప్రధాన ఆలయ స్వర్ణ విమాన గోపురం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 11:36 గంటలకు మూల నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన సీఎం రేవంత్ రెడ్డి స్వర్ణ దివ్య విమాన గోపురాన్ని స్వామి వారికి అంకితం చేశారు. దీంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ దివ్య విమాన స్వర్ణ గోపురం స్వర్ణ మయంగా మారింది. మహత్తర ఘట్టంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నివాసం నుంచి రోడ్డు మార్గన రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్టకు చేరుకున్నారు. ఆలయ ఈవో, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. మొదటగా గుట్టపైన ఉన్న యాగశాలకు చేరుకుని మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ నుంచి ఆలయ విమాన గోపురంపైకి చేరుకుని బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. వానమామలై పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్‌స్వామి పర్యవేక్షణలో సంప్రోక్షణ, మహా కుంభాభిషేకం ఘట్టం నిర్వహించి, బంగారు విమాన గోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు.

మిగతా 3 లో..



## కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం



### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దీనికోసం రేవంత్ ప్రభుత్వం.. అదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు.

మిగతా 2 లో..

## ఎమ్మెల్యే రాజా సింగ్‌కు బెదిరింపు కాల్స్



### తల నరికేస్తామంటూ హెచ్చరిక

తెలంగాణకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపుతోంది. గతంలోనూ పాక్, ఆఫ్గనిస్తాన్ కేంద్రంగా ఆయన హత్యకు కుట్ర జరిగిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో రాజా సింగ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. వేరే కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు రాజా సింగ్ హత్యకు కుట్ర పన్నిన నిందితులను అరెస్ట్ చేశారు.గోషామహల్ ఎమ్మెల్యే

మిగతా 2 లో..

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో ఉన్న శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్‌లో సహాయ చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీమ్, హైడ్రా, సికింద్రాబాద్ బైసన్ డివిజన్ ఇంజినీరింగ్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అయితే టన్నెల్‌లో మట్టి, నీరు చేరడంతో రక్షణ చర్యలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. "సొరంగంలో చిక్కుకున్న 8 మంది క్షేమంగా బయటపడేందుకు మేమంతా శాయశక్తులా కృషి చేస్తున్నాం," అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సహాయక బృందాలు టన్నెల్‌ను వివిధ మార్గాల్లో చెక్ చేస్తుండగా, పై భాగం నుంచి లోపలికి వెళ్లే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

# దొరకని ఆచూకి

## ఇంకా టన్నెల్ లోనే 8 మంది

- కొనసాగుతున్న సహాయ చర్యలు
- తీవ్రంగా శ్రమిస్తున్న రెస్క్యూ టీమ్
- ఎప్పటికప్పుడు పరిస్థితులపై అధికారులు సమీక్ష
- టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించిన మంత్రులు
- రెండు కిలోమీటర్లు నీరు, బురదతో నిండిన టన్నెల్
- పరిస్థితి ఏంటనేది ఇప్పుడే చెప్పలేం

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద టన్నెల్ కూలిన ప్రదేశం మొత్తం బురదతో నిండిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. టన్నెల్ లో విద్యుత్ సరఫరా లేకపోవడంతో లోపలికి వెళ్లడానికి రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించుకుంటూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. టన్నెల్ కూలిన ప్రాంతానికి నేరుగా

మిగతా 2 లో..





## బానిస మనస్తత్వాలు..

- మహాకుంభమేళా ఐక్యతకు గుర్తు
- భవిష్యత్ తరాలకు స్ఫూర్తి
- క్యాన్సర్ డేకేర్ కేంద్రాలను ప్రారంభిస్తా
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**బాగేశ్వర్ ధామ్ క్యాన్సర్ ఆస్పత్రికి శంకుస్థాపన**

మధ్యప్రదేశ్ లోని ఛతర్‌పూర్ జిల్లాలో బాగేశ్వర్ ధామ్‌ను సందర్శించారు ప్రధాని మోదీ. బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి స్వామి ధీరేంద్ర కృష్ణ శాస్త్రితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమంలో క్యాన్సర్ ఆస్పత్రికి మోదీ శంకుస్థాపన చేశారు. హిందువుల ఐక్యతకు

మిగతా 3 లో..



## హత్యకు కారణం భూ తగాదాలే

- కేసీఆర్, హరీశ్ రావుకు సంబంధం లేదు
- నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు
- రాజలింగమూర్తి హత్య కేసుపై వీడిన సస్పెన్స్

**ఏడుగురి అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు**



రాజలింగమూర్తి హత్య వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో సంబంధం ఉందనే వార్త రాజకీయంగా సంచలనం రేపగా.. అయితే హత్యతో వారికి సంబంధం లేదని పోలీసులు తేల్చి చెప్పారు. భూపాలపల్లిలో సామాజిక

మిగతా 3 లో..

## రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోంది

- కాంగ్రెస్ సీఎంకు బీజేపీ రక్షణ కవచం
- బీజేపీలో చేరే సరైన సమయం కోసం సిఎం వెయిటింగ్
- కేంద్రం నిధులు పక్కదారి పట్టించిన సిఎం
- సాక్ష్యాధారాలతో అనేక సార్లు ఫిర్యాదు చేశాం
- ఫిర్యాదు చేసినా కేంద్రం మౌనంగానే ఉంటోంది

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలా నిలుస్తోందని అన్నారు. అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే... కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్

మిగతా 3 లో..

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

- హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- ప్రభుత్వంపై 14 నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత
- రాష్ట్రంలో ప్రస్తుతం నిరుద్యోగ సమస్య ఉంది
- సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో

మిగతా 3 లో..

## మహా శివరాత్రికి తెలంగాణ ఆర్టీసీ సంసిద్ధం

### 3 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు

మహా శివరాత్రి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపబోతుంది. ప్రధానంగా శ్రీశైలం మహా క్షేత్రంతో పాటు వేములవాడ, కీసరగుట్ట, వేలాల, కాళేశ్వరం , ఏడుపాయల జాతర, కొమురవెల్లి కి ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వీటితో పాటు భక్తులు దర్శించుకునే అలంపూర్, ఉమా మహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులు అందుబాటులో

మిగతా 2 లో..

# వేగవంతమైన మెట్రో విస్తరణ పనులు

- మారనున్న హైదరాబాద్ రూపురేఖలు
- శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి మెట్రో
- ఎయిర్ పోర్ట్ నుంచి 40 నిమిషాల్లో ఫ్యూచర్ సిటీకి

**40 కిలోమీటర్లు డీపీఆర్ సిద్ధంచేసే పనుల్లో అధికారులు**



హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత దిశగా అడుగులు పడుతున్నాయి. ఇది కాలుష్యరహిత గ్రీన్ సిటీ గా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది ఆయన సంకల్పం. ఇందులో భాగంగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఐఐసీ లతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుండి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక ఉండాలన్నది ముఖ్యమంత్రి అభిమతం. ఈ ఆలోచనలు వాస్తవ రూపం దాల్చేందుకు కసరత్తు చేస్తున్నామని, దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న భవిష్యనగరిని కాలుష్యరహిత నగరంగా రూపొందించడంలో, దానికి అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో కారిడార్ సర్వే పనులను మెట్రో ఎండీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎయిర్ పోర్ట్ నుండి మీర్ ఖాన్ పేట్ లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకి అనేక సూచనలు చేశారు. కొంగర కలాన్ దాటిన తరువాత ప్రస్తుతం రోడ్ లేకపోవడం వల్ల కాలినడకన కొండలు, గుట్టలు దాటుకుని ఆయన ఈ క్షేత్ర పర్యటన జరిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ప్రజలకు అండగా పోరాడాలి

గుర్రం ఎంత వడిగలదైనా..రౌతు సరిగా లేకపోతే అది కుంటుతూ నడుస్తుందని సామెత. ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి అదే. కాంగ్రెస్ పార్టీకి సమర్థ నాయకత్వమే ఇప్పుడు లోపం. దానిని అందిపుచ్చుకునే ప్రయత్నం చేయడంలో రాహుల్ పెద్దగా పని చేయడం లేదు. ఆయన ఛరిష్మా పనిచేయడం లేదు. గత పార్లమెంట్‌లో ప్రతిపక్షహోదా కూడా దక్కని పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష మోదా కల్పించారు. లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రతిపక్షనేతగా ఉన్నారు. అయితే ఆయనక ఈ దేశంపైనా, సమస్యలపైనా పెద్దగా అవగాహన లేకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా చెప్పుకోవాలి. సమర్థత లేకపోవడం వల్లనే లోక్‌సభలో ప్రజల సమస్యలపై గట్టిగా నిలదీయలేక చతికిల పడుతున్నారు. విపక్షనేత ఎంత సమర్థుడ యితే అంతగా అధికార పక్షం ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేస్తుంది. కాంగ్రెస్‌లో ఆ లక్షణాలు కనిపించడం లేదు. అలాంటి లక్ష్యం కూడా కానరావడం లేదు. కేవలం సొంత ఎజెండాతో పోవడం వల్లనే మోడీ మరింత బలోపేతం అవుతున్నాడు. కూటమిగా ఏర్పడ్డ ఇండియా కూటమి ఓ రకంగా చెప్పాలంటే విచ్ఛిన్నం అయ్యిందనే చెప్పాలి. ఆప్ అంటే కాంగ్రెస్‌కు పడదు. కాంగ్రెస్ అంటే మమతా బెనర్జీకి పడదు. నాయకుడు అన్నవాడు విపక్షంలో ఉంటే విపక్ష పార్టీలను కలుపుకుని పోవాలి. కానీ ర ఆహుల్‌లో అలాంటి నాయకత్వ లక్షనాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు అధికారం వెలగబెట్టడం, అప్పులు చేయడం, రాష్ట్రాలను దివాళా తీయించడం అలవాటుగా చేసుకున్నాయి. కెసిఆర్, జగన్ పాలనతో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసాయి. క్రమక్రమంగా ఆయా ప్రాంతీయ పార్టీలను, వాటి నాయకులు రాష్ట్రాలను తమ సొంత ఆస్తులుగా,జాగీర్లుగా మార్చి ఏలుతున్నారు. అయితే వాటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. దానికి స్పష్టమైన సంకేతంగా మన ఉమ్మడి ఎపి అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో కుటుంబ పెత్తనం, నేతల అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు వారిని అధికారం నుంచి దూరం పెట్టారు. కర్నాటకలో ఓ వెలుగు వెలిగిన దేవెగౌడ, కుమారస్వామిల జేడీఎస్ ఇప్పుడు బిజెపికి తోకపార్టీగా మిగిలిపోయింది. ఇక మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌ను కూడా ప్రజలు ఊడ్చిపడేశారు. ఈ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో పశ్చిమబెంగాల్లో మమత సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, బిహార్‌లో నితీష్ సారథ్యంలోని జేడీయూలకు ఇదే గతిపట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. 2014కు ముందు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్థానాన్ని ఒక దశాబ్దం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు ఆక్రమించు కున్నాయి. యూపిఎ కూటమిలోని పార్టీల అవినీతిని భూతద్దంలో చూపెట్టి రాజకీయాల్లోకి గోబెల్స్ ప్రచారంతో వచ్చిన అర్వింద్ కేజ్రీవాల్ సైతం నేడు అదే అవినీతి కేసులతో ప్రజల చేతిలో దెబ్బతిన్నాడు. ఇప్పుడు అవినీతి వ్యతిరేకత నినాదాన్ని తుడిచిపెట్టేశాడు. దేశానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడని నమ్మిన ప్రజలను కేజ్రీవాల్ మోసం చేశాడు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని నిజం చేయాలనే మోడీ కలలు ఏమాత్రం నెరవేరడం లేదు. ఎందుకంటే ప్రజలు మోడీ విధానాల పైనా గుర్రుగా ఉన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల,నిరుద్యోగం, జిఎస్టీ వంటి సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మరోమారు కాంగ్రెస్‌కు ఊపిరి పోశారు. మోడీ సరిగా వ్యవహరించివుంటే కాంగ్రెస్‌కు ఈ అవకాశం కూడా వచ్చివుండేది కాదు. ఉత్తరాది హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి కొంత అనుకూలించి అధికారంలోకి రాగలిగి నప్పటికీ బిజెపిలో భయాందోళనలను కలిగిస్తోంది. ఎందుకంటే దాదాపు పదేళ్ల తర్వాత పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకుంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ను బలీయ శక్తిగా నిలిపి జాతీయ రాజకీయాల్లో తన పూర్వవైభవానికి తీసుకొని రాకున్నా బిజెపికి డేంజర్ బెల్స్ కనిపించేలా చేశాయి. అయితే ఈ పరిణామాలతో బిజెపి మేల్కోవడం లేదు. అలాగే కాంగ్రెస్ కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అవినీతి వ్యతిరేక ప్రచారంతో దూసుకువచ్చిన కేజ్రీవాల్ సైతం కొట్టుకు పోవడంతో భారత రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద అగాథం ఏర్పడింది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదు. ఉమ్మడిగా పోరాడలన్న ధైర్యం కాంగ్రెస్‌లో లేదు. సామర్థ్యం ఉన్న నాయకుడు గా రాహుల్ గాంధీ రాణించడం లేదు. పెద్ద రాష్ట్రమైన యూపీలో బీఎస్పీ పూర్తిగా చతికిలపడిపోయింది, దీంతో అక్కడి దళిత, మైనార్టీలంతా కాంగ్రెస్,సమాజ్‌వాది లను అక్కున చేర్చుకున్నారు. అయితే యోగి ఆదిత్యనాథ్ పాలన బాగున్నా జాతీయస్థాయి సమస్యలు ఆయనకు కూడా మింగుడు పడడం లేదు. విపక్ష నేతగా రాహుల్ గట్టిగా నిలబడాలంటే ఆయన చుట్టూ ఉన్న కోటరీ మారాలి. మంచి విపక్షనేతగా ఎదగాలి. సమసయలపై అధ్యయనం చేయాలి. కేవలం మోడీని తిడుతూ కూర్చోకుండా ఆయా సమస్యలను ముందుకేసుకుని పోరాడాలి. ప్రజల్లో అప్పుడే రాహుల్ పట్ల నమ్మకం ఏర్పడగలదు. ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తున్న రాహుల్ గాంధీకి ఆదరణ పెరగాలంటే పోరాటాలు చేయాలి. ఎక్కడ సమస్యలు ఉన్నా పరుగెత్తాలి. సమస్యల మూలాలను పసిగట్టాలి. ప్రజలకు అండగా పోరాడాలి. పెరిగిపోతున్న అసమానత లను, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం దాసోహం అవుతున్న తీరును మరింత సమర్థవంతంగా ప్రజలకు తెలియజేస్తూ పోరాట పంథాను మార్చుకోగలగాలి. రాహుల్ ఈ సమర్థ పోరాటమే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని మరింత సుస్థిరం చేస్తుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కినా కాంగ్రెస్ పాలనా తీరులో మాత్రం మార్పు రాలేదు. రాబోయే రోజుల్లో ఉత్తరాదిలోనూ ప్రాంతీయ పార్టీల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవ డానికి అన్ని అవకాశాలు అధికంగా ఉన్నాయి. కావాల్సిందల్లా కార్యాచరణ. ధృఢసంకల్పం మాత్రమే.ఇది తక్షణం బీజేపీకి నష్టం కలిగించకున్నా.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తన సామర్థ్యాన్ని, బలాన్ని పెంచుకో వడానికి ఉపయోగపడుతుంది. దీన్ని అందిపుచ్చుకునే సమర్థ నాయకత్వం రాహుల్ గాంధీకి ఉందా లేదా అన్నది ఆయన చేసే పోరాటంతో మాత్రమే తెలుస్తుంది.

## బానిస మనస్తత్వాలు..

మొదటిపేజీ తరువాయి..

ధీరేంద్ర శాస్త్రి చేస్తున్న కృషిని ప్రధాని కొనియాడారు. బాగేశ్వర్ ధామ్ మధ్యప్రదేశ్ లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఉంది. ప్రధాని మోదీ మధ్యాహ్నం 2 గంటలకు ఇక్కడికి చేరుకున్నారు. పండిట్ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి ఆయనకు ఆతిథ్యం ఇచ్చారు. దీని తరువాత ధీరేంద్ర శాస్త్రి అతన్ని బాలాజీ ఆలయానికి తీసుకెళ్లారు. ఇక్కడ ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు చేసి, పూలు సమర్పించారు. ఇక్కడి నుండి ప్రధాని మోదీ నేరుగా వేదికపైకి చేరుకున్నారు. ఇక్కడ పండిట్ ధీరేంద్ర శాస్త్రి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. దీని తరువాత, ప్రధాని మోదీ బటన్‌ను నొక్కడం ద్వారా 'బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్' శంకుస్థాపన చేశారు. రూ. 252 కోట్ల వ్యయంతో క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. ఈ ఆస్పత్రితో ఏడు జిల్లాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన తర్వాత ప్రధాని మోదీ ఇక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బుందేల్‌ఖండి భాషలో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మహాకుంభ్‌పై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు మోదీ. మహాకుంభ్ యువతకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కోట్లాదిమంది కుంభమేళాలో పుణ్యస్నానాలు చేశారన్నారు. కొందరు హిందూ ధర్మాన్ని అవమానించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు "ఈ రోజుల్లో మతాన్ని ఎగతాళి చేసే నాయకుల గుంపు ఒకటి ఉంది" అని ప్రధాని అన్నారు. "వారు హిందువుల విశ్వాసాన్ని ద్వేషించే వ్యక్తులు. వారు మన నమ్మకాలు, సంస్కృతి, దేవాలయాలపై దాడి చేస్తారు. మన పండుగలు, సంప్రదాయాలను దుర్వినియోగం చేస్తారు. జాగ్రత్తగా ఉండండి" అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు 'ధీరేంద్ర శాస్త్రి ప్రజలకు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. ఐక్యత మంత్రాన్ని కూడా ఇస్తున్నారు. ఈ క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించే బాధ్యత తీసుకున్నారు. ఇక నుంచి బాగేశ్వర్ ధామ్‌లో, భజన, ఆహారం, ఆరోగ్యకరమైన జీవితం, ఆశీర్వాదాలు లభిస్తాయి. దీన్ని సంకల్పించిన ధీరేంద్ర శాస్త్రిని అభినందిస్తున్నానని ప్రధాని అన్నారు. హనుమంతుని ఆశీస్సులతో, ఈ విశ్వాస కేంద్రం ఇప్పుడు ఆరోగ్య కేంద్రంగా మారబోతోంది. ఇక్కడ బాగేశ్వర్ ధామ్ క్యాన్సర్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్న ప్రధాని, ఈ సంస్థ 10 ఎకరాల్లో నిర్మించబడుతుందిబీ మొదటి దశలోనే ఇది 100 పడకల సౌకర్యాన్ని కలిగి ఉంటుందన్నారు. దీని వల్ల బుందేల్‌ఖండ్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. 'బానిస మనస్తత్వం' కలిగినవారు విదేశీ శక్తుల మద్దతుతో, భారతదేశ మత, సాంస్కృతిక సంప్రదాయాలపై దాడి చేస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఛత్తార్పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ సైన్స్ రీసెర్చ్ సెంటర్‌కు భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా ఐక్యతకు గుర్తుగా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇప్పటికే కోట్లాది మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసి సంత్‌ల ఆశీస్సులు తీసుకున్నారని చెప్పారు. ఈ ఆధ్యాత్మిక వేడుకను చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతారని ప్రధాని పేర్కొన్నారు. బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాట గురించి మాట్లాడుతూ మహాకుంభ్‌ను మృత్యుకుంభ్‌గా అభివర్ణించారు. దీనితో పెద్ద ఎత్తున వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలోనే మోదీ విపక్ష నేతలపై విరుచుకుపడ్డారు. "హిందూ విశ్వాసాలను ద్వేషించేవారు శతాబ్దాలుగా వివిధ వేషాల్లో జీవిస్తున్నారని" మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'బానిస మనస్తత్వం ఉన్న ఈ వ్యక్తులు మన నమ్మకాలు, దేవాలయాలు, సాధువులు, సంస్కృతి, సంప్రదాయాలపై దాడి చేస్తున్నారు. ఈ వ్యక్తులు మన పండుగలు, సంప్రదాయాలను, నమ్మకాలను విమర్శిస్తున్నారు. ఈ వర్గం మన సమాజాన్ని, ఐక్యతను విచ్ఛిన్నం చేయడమే ఎజెండాగా పనిచేస్తోంది' అని మోదీ అన్నారు. 144 సంవత్సరాల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్ ప్రాముఖ్యాన్ని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. దీనిని విజయవంతం చేయడంలో సఫాయి కార్మికులు, పోలీస్, వైద్య సిబ్బంది గొప్పగా పనిచేశారని ఆయన ప్రశంసించారు. యుగయుగాలుగా హిందూ మఠాలు, ధామాలు, దేవాలయాలు ఆరాధన, విశ్వాస కేంద్రాలుగా, సైన్స్, పరిశోధనలకు ఆలవాలంగా పనిచేస్తున్నాయని మోదీ అన్నారు. 'హిందూ సాధువులు యోగా, సైన్స్ జ్ఞానాన్ని అందించారు. నేడు ప్రపంచం యోగాను అనుసరిస్తోంది. యోగా మన దేశాన్ని గర్వపడేలా చేసింది. మన జెండాను ఎగురవేసింది' అని మోదీ అన్నారు. ప్రధానిగా తాను ఎల్లప్పుడూ 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' అనే సూత్రంలో పనిచేస్తానని, ఇప్పుడు 'సబ్‌కా ఇలాజ్, సబ్‌కా ఆరోగ్య' అనే ప్రతిజ్ఞను కూడా జోడించానని మోదీ అన్నారు. రానున్న మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లో క్యాన్సర్ డేకేర్ కేంద్రాలను ప్రారంభిస్తామని మోదీ అన్నారు.

## ఎమ్మెల్యే రాజా సింగ్‌కు బెదిరింపు కాల్స్

మొదటిపేజీ తరువాయి..

రాజాసింగ్ కు తాజాగా మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఆదివారం మధ్యాహ్నం తనకు రెండు నంబర్ల నుంచి కాల్స్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈరోజు కాకపోతే రేపు అయినా నీ తల నరికేస్తాం ఇన్షాల్లా! అంటూ తనను హెచ్చరించారని రాజా సింగ్ చెప్పారు. ఇప్పుడు మీ మోదీ (ప్రధాని నరేంద్ర మోదీ), మీ యోగి (యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్) కూడా నిన్ను రక్షించలేరంటూ తనను హెచ్చరించినట్లు టైగర్ రాజాసింగ్ తెలిపారు. ఆ ఫోన్ నంబర్లు వివరాలు మీడియాకు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా హిందువులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులను ఎవరూ పట్టించుకోరని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. తాను హిందువుల కోసం మాట్లాడితే ఉద్దేశపూర్వకంగానే తనపై చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. విద్వేషపూరిత ప్రసంగం చేశాడని సాకులు చెబుతూ తన సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేపిస్తున్నారని వాపోయారు. శైవ క్షేత్రం శ్రీశైలంలో శివ భక్తుల పైన పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని రాజా సింగ్ తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం ఒకరిద్దరు వ్యక్తుల మీద జరిగిన దాడి కాదని, మొత్తం హిందువుల మీద జరిగిన దాడిగా అభివర్ణించారు.హిందువుల పుణ్యక్షేత్రం శ్రీశైలంలో ముస్లింలకి షాపులు ఎందుకు ఇస్తున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. భారతదేశంలో భావప్రకటన స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని, అందుకు ఈ ఘటనే ఉదాహరణగా నిలుస్తుందన్నారు. "కంటెంట్ మోడరేషన్" ముసుగులో జరుగుతున్న వివక్షను హిందువులు బహిర్గతం చేయాలని మీడియాను తనకు సహకరించాలని కోరారు. హిందూ హక్కుల కోసం నినదిస్తే.. ఎలా అణచివేతకు గురవుతున్నారో హిందువులంతా తెలుకోవాలన్నారు.

## కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం లభించనుంది.. అయితే.. అనుమతులకు ముందు నాణ్యత, ప్రమాణాలపై సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకోనుంది. ఆయా కంపెనీలు.. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సెల్ఫ్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ ప్రకటనలో తెలిపింది. అయితే.. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వనున్నారు. ఇదిలాఉంటే.. గతంలో తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్మకోవడానికి టీజీ బీసీఎల్అనుమతులు ఇవ్వడం జరిగింది. అనుమతులు పొందిన సోమ్ డిస్టిలరీస్ పై పలు ఆరోపణలు రావడంతో ఈ కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. సోమ్ డిస్టిలరీస్ పై వచ్చిన ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే. కొత్తగా అనుమతులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్ ను ఆదేశించింది. ఈ మేరకు బెవరీస్ కార్పొరేషన్ తెలంగాణలో టీజీబీసీఎల్ నందు రిజిస్టర్ కాని కొత్త సప్లయిర్స్ కు అనుమతులు ఇవ్వడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజుల పాటు ఆన్‌లైన్‌లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కాబడి, సరఫరా చేస్తున్న సప్లయిర్స్ ప్రస్తుతం ఉన్న పద్ధతుల్లోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు.. తెలంగాణ బెవరీస్ కార్పొరేషన్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ.. కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నారు.

## మహా శివరాత్రికి తెలంగాణ ఆర్టీసీ సంసిద్ధం

మొదటిపేజీ తరువాయి..

ఉంటాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ స్పెషల్ బస్సులు హైదరాబాద్‌లోని మహాత్మ గాంధీ బస్ స్టాండ్, జూబ్లీ బస్ స్టేషన్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ స్పెషల్ బస్సుల్లో 50 శాతం అదనపు చార్జీలను వసూలు చేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. గత ఏడాది శివరాత్రికన్నా ఈసారి 809 బస్సులను అదనంగా నడపనున్నారు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్. రద్దీకి అనుగుణంగా బస్సులను పెంచుతామన్నారు. మహా శివరాత్రి స్పెషల్ బస్సుల్లో కూడా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపారు.

# వేగవంతమైన మెట్రో విస్తరణ పనులు

మొదటిపేజీ తరువాయి..

ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుంది. ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పరచబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్నాన్ పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కోండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా బహదూర్ గుడా లో ఉన్న దాదాపు 1000 నుండి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గుడా, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్ లో మెట్రో రైల్ కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని ఆయన తెలిపారు. రావిర్యాల్ ఎగ్జిట్ నుండి ఇప్పటికే నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు దాదాపు 22 కిలోమీటర్లు కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగుడా, మీర్ ఖాన్ పేట్ వరకు హెచ్ఎండీఏ 100 మీటర్లు ( 328 అడుగులు) వెడల్పున నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్లు (72 అడుగులు) మెట్రో రైల్ కి కేటాయించింది. ఈ కేటాయించిన రోడ్ మధ్య స్థలంలో మెట్రో రైల్ కారిడార్ 'ఎట్ గ్రేడ్' (భూ తలంపై) మెట్రోగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ విశాలమైన రోడ్ మధ్య లో అదే లెవెల్ లో మెట్రో రైల్ ఉంటే దానికి ఇరువైపులా మూడు లేన్ల ప్రధాన రహదారి ఉంటుందని, మెట్రోను, ప్రధాన రహదారిని విభజిస్తూ ఆకర్షణీయమైన చెట్లను, గ్రీనరీని అభివృద్ధి చేస్తామని, ప్రధాన రహదారి కి ఇరువైపులా మరల రెండు సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.తన గత అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, డాక్టర్ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఓఆర్ఆర్ నిర్మిస్తున్నప్పుడు ఓఆర్ఆర్ లో అంతర్భాగంగా భవిష్యత్ లో నిర్మించబోయే మెట్రో కి తగినంత స్థలాన్ని కేటాయించాలన్న అప్పటి తన ప్రతిపాదనను డాక్టర్ వైఎస్ఆర్ అంగీకరించి ఓఆర్ఆర్ లో 20 మీటర్లు మెట్రోకి కేటాయించడం జరిగిందని మెట్రో ఎండీ తెలిపారు. అప్పట్లో అనేక మంది ఓఆర్ఆర్, మెట్రో వంటి బృహత్ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితమవుతాయని, అవి ఆచరణ సాధ్యం కాదని అపహాస్యం చేసినా, ఈ రోజు ఓఆర్ఆర్, మెట్రో రెండూ కూడా కార్యరూపం దాల్చాయని అయన చెప్పారు. వీటివల్ల హైదరాబాద్ ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెంది, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షిస్తోందనిబీ ప్రస్తుత ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తున్న మౌలిక వసతుల ప్రాజెక్టులతో హైద్రాబాద్ కు మరింత ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మెట్రో ఎండీ అన్నారు. ఏవిధంగా అయితే ప్రపంచంలో ప్రప్రథమంగా 22 వేల కోట్ల రూపాయలతో మెట్రో మొదటి దశను 69 కిలోమీటర్ల మేర పీపీపీ పద్ధతిన విజయవంతంగా పూర్తి చేశామో, అదే విధంగా ఈ ప్రణాళికలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో కార్యరూపం దాల్చేలా హెచ్ఎండీఏ, టీజీఐఐసి, మెట్రో రైల్ సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తాయని ఆయన అన్నారు. నార్త్ సిటీ లోని మేడ్చల్, శామీర్ పేట్ కారిడార్లతో పాటు, ఈ ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ డీపీఆర్ కూడా ఈ మార్చి నెలాఖరుకు పూర్తి చేసి, రాష్ట్ర



ప్రభుత్వ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి వీటిని సమర్పిస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుంది. ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్త మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్నాన్ పల్లి గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కోండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు. బహదూర్ గుడాలో ఉన్న దాదాపు 1000 నుండి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గుడా, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్ లో మెట్రో రైల్ కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని ఆయన తెలిపారు.

# దొరకని ఆచూకి

మొదటిపేజీ తరువాయి..





వెళ్లడానికి కొండపై నుంచి సొరంగం తీసే యోచన కూడా చేస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు నిరంతరం సహాయకచర్యలకు పర్యవేక్షిస్తున్నారు. ఇద్దరు



మంత్రులు టన్నెల్ లోపలికి వెళి కూడా పరిశీలించారు. అయితే టన్నెల్ 12వ కిలోమీటర్ వరకు మాత్రమే రెస్క్యూ సిబ్బంది వెళ్లగలుగుతున్నారు. అక్కడి మరో రెండు కిలోమీటర్ల దూరంలో 8 మంది కార్మికులు ఉన్నారని భావిస్తున్నారు. ఆ రెండు కిలోమీటర్లు మొత్తం నీరు, బురదతో నిండిపోయింది. దీంతో నీటిని బయటికి పంపించాకే సహాయచర్యలకు అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. 8 మంది కార్మికుల ప్రాణాలు రక్షించడానికి పైనుండి, సైడ్ నుండి డ్రిల్లింగ్ చేయాలని చూస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం తీసుకుంటామన్నారు. నేవీ సిబ్బందిని తీసుకువస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో బురద,నీరు ఉండడంతో కొంత ఆటంకాలు కలుగుతున్నాయన్నారు. మరోవైపు హై టెక్నాలజీ మిషనరీ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు.

నీరు, బురద తోడేసే పనులు సాగుతున్నాయని సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నారని జూపల్లి తెలిపారు. సహాయక బృందాలు టన్నెల్ బోర్ మిషన్‌కు చేరువగా వెళ్లాయని వివరించారు. రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి నిరంతరాయంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. లోపల చిక్కుకున్న కార్మికుల నుంచి ఎలాంటి శబ్దాలు రావట్లేదని తెలిపారు. 8మందిని ప్రాణాలతో తీసుకువచ్చేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సైతం టన్నెల్ ప్రమాద సహాయక చర్యలపై సమీక్షించారు. రంగంలో శిథిలాలు 23 నుంచి 25 అడుగుల మేర ఉన్నాయి. కేవలం నాలుగైదు అడుగుల మేర పైభాగం మిగిలి ఉంది. పరిస్థితి ఏంటనేది ఇప్పుడే చెప్పలేం. కానీ ఓ ఆశతో ఉన్నాం. ఘటన జరిగిన తీరు చాలా ఆందోళనకరం. బతికే అవకాశాలు ఆశాజనకంగా లేవు. రెస్క్యూ సిబ్బంది వారి పేర్లను పిలిచినప్పటికీ అటు వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. దాదాపు 100 అడుగుల దగ్గరకు సిబ్బంది చేరుకున్నారు. ఏ యంత్రాన్ని లోపలికి తీసుకెళ్లే పరిస్థితి లేదు. సొరంగంలో ఘటన చాలా తీవ్రంగా జరిగింది. లోపలికి వెళ్లిన తర్వాత నాకు ఏమనిపించిందంటే బయటకు వచ్చిన 42 మంది కార్మికులు చాలా అదృష్టవంతులు అని. బయటకు వచ్చిన కార్మికులు ఈదుకుంటూ వచ్చారు. ఎన్డీఆర్ఎఫ్, డిఫెన్స్ సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. నేవీ బృందాలు వస్తున్నాయి. మేము ఏ తరహా ప్రయతాన్ని వదులుకోవాలని అనుకోవట్లేదని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు. ఆరు నియోజకవర్గాల్లో 3 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు.. 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు.. నాలుగు దశాబ్దాల కాలంగా ముందుకు సాగడం లేదు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. దీంతో సుమారు ఐదేళ్ల తర్వాత టన్నెల్ పనులు ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. అంతలోనే అనుకోని ప్రమాదం జరిగింది.. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్గొండ జిల్లాకు నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైన పని. అందుకే టన్నెల్ ద్వారా నీటిని తరలించాని నిర్ణయించారు. ఆయకట్టుకు సాగునీటిని మళ్లించేందుకు నిర్మిస్తున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం దేశంలోనే అతి పెద్దది. ఈ టన్నెల్ నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట దగ్గర మొదలై.. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి దగ్గర పూర్తవుతుంది. శ్రీశైలం నీటిమట్టం 826 అడుగుల నుంచి నీటిని మళ్లించేలా.. నాలుగువేల క్యూసెక్కుల సామర్థ్యంతో 43.93 కిలో మీటర్ల దూరం టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వుతున్నారు. దీనిద్వారా వచ్చిన నీటిని డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నింపాలి. శ్రీశైలం వైపు నుంచి చేపట్టిన ఇన్‌లైట్ సొరంగం 13.97 కిలోమీటర్ల తవ్వకం పని పూర్తయింది. నీళ్లు బయటకు వచ్చే ఔట్‌లెట్ వైపు నుంచి 20.4 కి.మీ. దూరం తవ్వారు. మొత్తమ్మీద మరో 9.6 కి.మీ. మేర సొరంగం ఇంకా తవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది.

# రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోంది

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతున్నదో అంతుచిక్కటం లేదని, అది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిందని కేటీఆర్ విమర్శించారు. తాజాగా రేవంత్‌రెడ్డి సరైన సమయంలో బీజేపీలో చేరుతానని హామీ ఇచ్చి లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లే తెలంగాణ కేంద్ర మంత్రులతో సహా మొత్తం బీజేపీ నాయకులు రేవంత్‌రెడ్డిని కాపాడుతూ రక్షణ కవచంగా నిలుస్తున్నారని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తానుచేస్తున్న ఆరోపణలో వాస్తవం లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అవినీతి, అరాచకాలపై వెంటనే స్పందించి తన



చిత్తశుద్ధి బీజేపీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖకు చెందిన రూ.1337 కోట్ల నిధులను సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత బావమరిదికి అప్పనంగా కట్టబెట్టి, అమృత్ పథకంలో చేసిన సాంకు సంబంధించిన పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి స్వయంగా వెళ్లి అందజేశామని, సాక్ష్యాలు అందించినా ఇప్పటికీ కేంద్రం స్పందించకపోవటం అంటే రేవంత్‌రెడ్డిని కాపాడుతున్నట్టేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ సంస్థల నుంచి చదరపు అడుగుకు రూ.150 చొప్పున ఆర్‌ఆర్ (రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ) ట్యాక్స్ పేరిట పన్ను వసూలు చేస్తున్నదని ప్రధాని మోదీ స్వయంగా పేర్కొన్నారని, కనీసం వాటిపై బీజేపీ ఒక మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు చేసి, భారీగా నగదు, ఆస్తులను గుర్తించినట్టుగా వార్తలు వచ్చి ఐదు నెలలు దాటినా ఇప్పటికీ అటు ఈడీ గాని, ఇటు మంత్రిగాని వాటిపై అధికారిక ప్రకటన కూడా విడుదల చేయలేదని గుర్తుచేశారు.

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమానికి ఎమ్మెల్సీ కవిత చేయూత

### ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్ ఏర్పాటుకు సహకారం సోమవారం నాడు స్వయంగా కేసీఆర్ జిరాక్స్ సెంటర్ ను ప్రారంభించనున్న ఎమ్మెల్సీ కవిత

సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 23 దంతాలపల్లి ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, పార్టీ అధినేత కేసీఆర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలిచే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఓ కార్యకర్తకు చేయూతను అందించి మరోసారి తన గొప్పమనసు చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజాపురం గ్రామానికి చెందిన చిర్రా సతీష్ కుటుంబం





2001లో పార్టీ ఆవిర్భావం నుంచి బీఆర్ఎస్ కార్యకర్త, కెసిఆర్ వీరాభిమాని, చిన్ననాటి నుంచి వినికిడి సమస్య ఉన్న సతీష్ డిగ్రీ పూర్తి చేశారు. అయితే, స్వయం ఉపాధి కోసం జిరాక్స్ మిషన్, లాప్టాప్ ఇప్పిస్తే స్వయం ఉపాధి పొందుతానని ఇటీవల కెసిఆర్ జన్మదినం రోజున ఎమ్మెల్సీ కవితకు సతీష్ మెసేజ్ చేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయన స్వయం ఉపాధి కావలసినవి సమకూర్చారు.జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి సహకారం అందించడమే కాకుండా సోమవారం నాడు రామానుజపురం కు విచ్చేసి స్వయంగా ఎమ్మెల్సీ కవిత జిరాక్స్ సెంటర్ ను ప్రారంభించబోతున్నారు.

## శ్రీకాళహస్తిలో శివరాత్రి ఏర్పాట్లు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి23:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన వాయులింగేశ్వరుడు మహా శివరాత్రి ఉత్సవాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆలయ అధికారులు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చలువపందిళ్లు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు స్వామి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదిలావుంటే భక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లే శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, ఆవరణలో కళాకారులు తీర్చిదిద్దిన రంగవల్లులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాన ఆలయం, గోపురాలకు చేసిన విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. జ్ఞానప్రసూనాంబిక అతిథిగృహ సమీపంలోని దుకాణ సముదాయ గోడకు వేసిన చిత్రాలు అబ్బురమనిపిస్తున్నాయి. విభిన్నరకాల నృత్య భంగిమలున్న ఈ చిత్రాలు అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఇక్కడే శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయంలోని పలు ప్రదేశాలను కూలీలు నీటితో శుభ్రం చేస్తున్నారు. రాతిస్తంభాలపై పడిన ధూళిని ప్రత్యేక యంత్రాలతో తొలగిస్తున్నారు. ఉత్సవాలకు వివిధప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ ప్రాంగణంలో అధికారులు చలువ పందిళ్లు ఏర్పాటు చేయనున్నారు.



# యాద్రాద్రీశుడికి స్వర్ణ విమాన గోపురం

మొదటిపేజీ తరువాయి..

బంగారంతో మెరిసిపోతున్న యాదగిరిగుట్ట స్వర్ణ దివ్య విమాన గోపురం మహోజ్జ్వలంగా, దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం స్వర్ణ విమాన గోపురం 50.5 అడుగులఎత్తులో, సుమారు 10,759 వేల ఎస్ఎఫ్‌టీలు ఉంది. దేశంలోనే అతి ఎత్తయిన ఏకైక స్వర్ణ విమాన గోపురంగా రికార్డు సృష్టించింది. రూ.80 కోట్లు నిధులతో 68 కిలోల బంగారంతో స్వర్ణతాపడం



చేశారు. స్వర్ణ విమాన గోపురం కోసం భక్తులు, దాతలు నుంచి విరాళాలు సేకరించారు. విరాళాలు ఇచ్చిన దాతలకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. బంగారు విమాన దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పట్లు చేశారు. స్వర్ణ దివ్య విమాన గోపురం ఆవిష్కరణ ఘట్టంతో యాదగిరిగుట్ట ఆలయ పరిసర ప్రాంతాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయింది.స్వర్ణ విమాన గోపురం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు సీఎస్ శాంతకుమారి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హత్యకు కారణం భూ తగాదాలే

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్త రాజలింగమూర్తి హత్యకు సంబంధించి పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ప్రాజెక్టులో అవినీతి అక్రమాలపై కేసు వేసిన రాజలింగమూర్తి నాలుగు రోజుల క్రితం హత్య కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ హత్య కేసును పోలీసులు సవాల్‌గా తీసుకుని ముమ్మర దర్యాప్తు చేశారు. కాల్ డేటా ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగా విమర్శలు చేశారు. ఇది వాస్తవం కాదని బీఆర్ఎస్ పార్టీ ఖండించినా కూడా రాజకీయంగా చిచ్చు రేపింది. ఈ హత్య కేసును పోలీసులు ఛేదించారు. భూవివాదం వల్లే హత్య జరిగినట్లు పోలీసుల నిర్ధారణ చేశారు. ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ కాగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే కేసు వివరాలు వెల్లడించారు. హత్య కేసులో రేణికుంట్ల సంజీవ్, పింగిలి సీమంత్, మోరె కుమార్, కొత్తూరి కిరణ్, రేణికుంట్ల కొమురయ్య, దాసరి కృష్ణ, రేణిగుంట్ల సాంబయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. కొత్త హరిబాబు, పుల్ల నరేష్, పుల్ల సురేష్ పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి 2 కత్తులు, 2 రాడ్లు, 5 బైక్‌లు, 7 సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు కలిసి హత్య చేయగా.. ఇద్దరు రెక్కీలో పాల్గొన్నారు. హత్యతో సంబంధం ఉన్న వారందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తామని ఎస్పీ కిరణ్ ఖారే వెల్లడించారు. ఎకరం భూమి వివాదమే హత్యకు దారితీసిందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎకరం భూమికి సంబంధించి ఏ1 నిందితుడైన రేణిగుంట్ల



సంజీవ్‌కు, రాజలింగమూర్తికి చాలా రోజుల నుంచి గొడవ నడుస్తోందన్నారు. ఇందులో కొంత భాగం తన పేర రాయించుకున్నాడంటూ రాజలింగమూర్తిపై సంజీవ్ కక్ష్య పెంచుకుని హత మార్చాలని నిర్ణయించుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందుకోసం తన బంధువుల సాయం కూడా తీసుకున్నాడని జిల్లా ఎస్పీ తెలిపారు. పక్కా పథకం ప్రకారం ఈ హత్య జరిగిందన్నారు. సంజీవ్ ఇతర నిందితులు వరంగల్ కాశీబుగ్గ ప్రాంతంలో రెండు కత్తులు, ఓ రాడ్ కొనుగోలు చేశారు. ఈ నెల 19న రాత్రి రాజలింగమూర్తిని దారికాచి అడ్డగించి కళ్లల్లో కారం చల్లి దారుణంగా హతమార్చారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు సహా మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు చెప్పారు. భూ వివాదాలు సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని భూపాలపల్లికి చెందిన మృతుడు రాజలింగమూర్తి (47) అప్పట్లో కేసు వేశారు. రాజలింగమూర్తి భార్య మాజీ కౌన్సిలర్. ఆమె 2019లో జరిగిన పురపాలక ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందారు. కొద్ది నెలల తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించారు. దీంతో ఆయన హత్యకు ఏమైనా రాజకీయ కుట్ర ఉందా అనే చర్చ సైతం జరిగింది. అయితే పోలీసుల విచారణలో భూ తగాదాలతోనే హత్య జరిగినట్లు తేలింది.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించి, పలు సమావేశాల్లో పట్టభద్రులతో సమావేశమయ్యారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ, ఆదిలాబాద్- కరీంనగర్- నిజామాబాద్, మెదక్ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేస్తున్నాం. బీజేపీ మాత్రమే మూడు స్థానాల నుంచి పోటీ చేస్తోందన్నారు. విద్యావంతులు, ఉద్యోగులతో మాట్లాడే పరిస్థితి లేకపోవడంతో వేరే పార్టీలు పోటీ చేసే ధైర్యం చేయట్లేదు. మూడు సీట్లను బీజేపీ దక్కించుకుంటుందన్న నమ్మకం నాకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం నిరుద్యోగ సమస్య ఉంది. ఉపాధ్యాయులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇక కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 సబ్ గ్యారంటీలు అమలు చేయట్లేదు. వీటిపై ఆయా వర్గాల వారు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై 14 నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఈ ప్రభుత్వం ఎప్పుడు ఉండిపోతుందా అన్న పరిస్థితి ఉంది. మహిళలు, నిరుద్యోగులు, రైతులు, రైతు కూలీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎన్నికల ముందు అన్ని వర్గాల వారికి ఏదో ఒక హామీ ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా మోసం చేస్తోందని వారికి అర్థం అయింది. 100 రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారంటీలు 400 రోజులు అవుతున్న అతీగతీ లేదు. గ్యారంటీల అమలులో ప్రభుత్వం దగ్గర కనీసం ఎలాంటి కార్యాచరణ లేదు. హామీలతో అర చేతిలో వైకుంఠం చూపిస్తుంది తప్ప.. అమలు విషయంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. మహిళలకు నెలకు ఇస్తానన్న రూ.2 వేలు ఎప్పుడిస్తారో తెలియదు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.35 వేలు బాకీ పడింది. కల్యాణ లక్ష్మీ పథకంలో భాగంగా ఇప్పటి వరకు ఒక్క జంట కు కూడా తులం బంగారం ఇవ్వలేదు. రైతు భరోసా కింద రైతుకు, రైతు కూలీకి ఏటా రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. 50 లక్షల మంది రైతులు, 20 లక్షల మంది కౌలు రైతులకు ఇచ్చిన దాఖలాలు లేవు. వారి పంటపై ఇస్తామన్న బోనస్ ఏది? ఏ గ్రామంలో ఇల్లు కట్టించలేదో ఆ గ్రామంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆయన మాటపై నిలబడాలని నేను డిమాండ్ చేస్తున్నా. పక్కా ఇళ్ల నిర్మాణానికి ఇస్తామన్న రూ.5 లక్షలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలి. తెలంగాణ ఉద్యమం కారులకు 250 గజాల భూమి, అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.25 వేలు ఇస్తానని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. యువ వికాసం పేరుతో విద్యా భరోసా కార్డులు ఒక్క విద్యార్థికి కూడా ఇవ్వలేదు. పింఛన్ 2 వేల నుంచి 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందో తెలియదు. దివ్యంగులు, పెన్షన్ దారులను కాంగ్రెస్ ప్రభుతం మోసం చేస్తూ కాలం వెళ్లబుచుతోంది.ఆయుష్మాన్ భారత్ దేశం మొత్తం విజయవంతంగా అమలు అవుతుంటే.. తెలంగాణలో మాత్రం కేసీఆర్ పుణ్యమా అని తెలంగాణలో అమలు కాలేదు. కాంగ్రెస్ వచ్చాక కూడా పూర్తిగా అమలు చేయకుండా రోగులను ఇబ్బంది పెడుతోంది. గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లకు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు వాటి ఊసే ఎత్తట్లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్ అయిన వారికి 5 డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం గాల్లో దీపంలా ఉంచింది. రిటైర్ అయిన వారికి అందాల్సిన బెనిఫిట్స్ ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఉంది. పీఆర్సీ అమలు విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంనిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తోంది.

4 వేల నిరుద్యోగ భృతి ఊసు లేదు. బెల్ట్ షాపుల నిర్మూలనపై ఎలాంటి చర్యలు లేవు. బీసీ సబ్ ప్లాన్, మైనారిటీ షబ్ ప్లాన్ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. బీడీ కార్మికులకు ఈఎస్ఐ పరిధిలోకి తెస్తామన్న హామీ ఏమైంది. జర్నలిస్టులకు ఇల్లు, ఎవరైనా చనిపోతే రూ.5 లక్షలు ఇస్తామన్న హామీలు గాలికొదిలేశారు. పేదలకు సన్న బియ్యం.ఇస్తామని హామీ ఇచ్చారు.. కానీ ప్రధాని మోదీ గారు ప్రతి నెలా ఇస్తున్న 5 కేజీల ఉచిత బియ్యం కూడా సరిగ్గా సరఫరా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి చేతులెత్తేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అంశాల్లో



కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్యూర్ కళ్ళకు కట్టినట్టు కనిపిస్తోంది. కేసీఆర్ అనాలోచిత నిర్ణయాలతో రూ.8 లక్షల కోట్ల కోట్ల అప్పులు తెచ్చింది. ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తోంది. మా పార్టీ అధికారంలోకివస్తే చాలు.. రాష్ట్రం ఏం అయిపోయినా పర్లేదు అన్న ధోరణిలో హామీలు ఇచ్చి... ఇప్పుడు అధికారంలోకి వచ్చిన పార్టీ అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేస్తోంది. డీఎస్సీ కోసం నిరుద్యోగులు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు రూ.80 వేలా కోట్ల అప్పుల్లో ఉన్నాయి. డిస్కంలకు ప్రభుత్వ సంస్థలు రూ.28,840 కోట్లు బకాయిలు ఉన్నాయి. వాటి బకాయిలు చెలించి నష్టాల నుంచి కాపాడాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు చూస్తోంది. నిజమైన తెలంగాణ ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు. నిజమైన మార్పు తెలంగాణలో అవసరం ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ని తెలంగాణ ప్రజలు ఆదరించారు. రానున్న రోజుల్లో కూడా మరింతగా ఆదరిస్తారని ఆశిస్తున్నాము. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినా ఆ పార్టీకి గాడిద గుడ్డు సున్నా సీట్లు వస్తాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్, టీచర్ ఎన్నికలు మార్కుగా విద్యావంతులు, టీచర్లు బీజేపీకి ఓటేసి గెలిపించాలని కోరుతున్నానన్నారు.


# పబ్లిక్ నోటీసు

## ఆభరణాల వేలం కోరుతూ ఆహ్వాన ప్రకటన

నమోదిత కార్యాలయం: 601 & 602, పెనిన్సులా బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ A, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై - 400 013.

DCB BANK

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు DCB బ్యాంక్ లిమిటెడ్ (DCB బ్యాంక్)లో తాకట్టు పెట్టిన జ్యూవెలరీకి సంబంధించి DCB బ్యాంక్ లిమిటెడ్ నుండి పొందే సౌకర్యాలలో మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయబడ్డాయి. తాకట్టు పెట్టిన ఆభరణాలు మొత్తం బకాయిలు చెల్లించడంలో విఫలమైనందున మేము వాటిని వేలం వేయడానికి పూనుకున్నాము. DCB బ్యాంక్ లిమిటెడ్ ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(ల)ను తీసివేయడానికి / వేలం తేదీ(ల)ని మార్చడానికి అధికారం కలిగి ఉంది. వేలం ఆన్‌లైన్‌లో https://egold.auctiontiger.net ద్వారా 06.03.2025 & 07.03.2025 మ॥ 12:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు నిర్వహించబడుతుంది.

| క్ర.సం. | ఖాతాదారు ఐడి | ఖాతాదారు పేరు | లొకేషన్/ప్రదేశం |
|---|---|---|---|
| 1 | 104361826 | ఆశన్న ఎల్ | ఆదిలాబాద్ |
| 2 | 102695209 | తంపడ అరుణ కుమారి | బేగంపేట్ |
| 3 | 102664111 | కొడారి సందీప్ | బేగంపేట్ |
| 4 | 102849976 | కండే కుమారస్వామి | భూపాలపల్లి |
| 5 | 102867362 | జక్కు శ్రీనివాస్ | భూపాలపల్లి |
| 6 | 102865575 | గడమ్ సంపత్ | భూపాలపల్లి |
| 7 | 104293347 | జాటోత్ తిరుపతి | భూపాలపల్లి |
| 8 | 103958447 | మౌనిక దూలం | భూపాలపల్లి |
| 9 | 105491239 | వంకుడోతు పద్మ | భూపాలపల్లి |
| 10 | 103856628 | సామల విజయేందర్ రెడ్డి | భూపాలపల్లి |
| 11 | 106652079 | కేతం బక్కయ్య | భూపాలపల్లి |
| 12 | 106652406 | బొజ్జం మహేందర్ | భూపాలపల్లి |
| 13 | 104764330 | ధరావత్ హుస్సేన్ | భూపాలపల్లి |
| 14 | 106792531 | మానేటి నాగరాజు | భూపాలపల్లి |
| 15 | 104764328 | కొత్తూరి రమేష్ కుమార్ | భూపాలపల్లి |
| 16 | 103011537 | పసులోటి శ్రీకాంత్ | భూపాలపల్లి |
| 17 | 107154750 | బేతు సంపత్ | భూపాలపల్లి |
| 18 | 103335692 | దేవకరణ్ యాదవ్ | హైదరాబాద్ |
| 19 | 106201035 | మహ్మద్ అర్షద్ ఉద్దీన్ AF | హైదరాబాద్ |
| 20 | 103021870 | అభిరామ్ అగర్వాల్ | హైదరాబాద్ |
| 21 | 102722194 | శాంతి దేవి | హైదరాబాద్ |
| 22 | 100545669 | కందుకూరి శ్రీనివాసులు | హైదరాబాద్ |
| 23 | 104849856 | కండవల్లి థియోడర్ హెరల్ | హైదరాబాద్ |
| 24 | 101993407 | గగన్ చైతన్య వల్లభు | హైదరాబాద్ |
| 25 | 105953772 | మద్దెల వినీల | హైదరాబాద్ |
| 26 | 105976124 | రేసు భరత్ కుమార్ | హైదరాబాద్ |
| 27 | 104023952 | మహేజాబీన్ హస్నా | హైదరాబాద్ |
| 28 | 50004662 | డాక్టర్ శరత్ చంద్ర బొంత | హైదరాబాద్ |
| 29 | 101924364 | సయ్యద్ అబ్దుల్లా | హైదరాబాద్ |
| 30 | 107306485 | ఎల్లాప్రగడ కుసుమ శ్రీ | హైదరాబాద్ |
| 31 | 102063616 | పచ్చ రవి | హైదరాబాద్ |
| 32 | 50005123 | శ్రీమతి సుప్రద బొంత | హైదరాబాద్ |
| 33 | 106222647 | కుజాల శ్రీనివాస్ | హైదరాబాద్ |
| 34 | 106600790 | వాయిలా రాఖీ | హైదరాబాద్ |
| 35 | 106856557 | కుర్ర విజయ లక్ష్మి గౌడ్ | హైదరాబాద్ |
| 36 | 103090485 | బొందడ రాకేష్ నాగ చైత్ | హైదరాబాద్ |
| 37 | 101271092 | తండా సాయికుమార్ గౌడ్ | హైదరాబాద్ |
| 38 | 102797514 | గుండబోయిన బాలరాజు | హైదరాబాద్ |
| 39 | 100429812 | గోరంతల శ్వేత | హైదరాబాద్ |
| 40 | 106303071 | కురకుల జగదీశ్వరి | హైదరాబాద్ |
| 41 | 106410732 | బోడపట్ల జ్యోత్స్న రెడ్డి | హైదరాబాద్ |
| 42 | 106492581 | సర్వ ఆంజనేయ ప్రసాద్ | హైదరాబాద్ |
| 43 | 102866938 | గుండ్ల బాలకృష్ణ రెడ్డి | హైదరాబాద్ |
| 44 | 101202420 | మెండే మన్మోహన్ యాదవ్ | హైదరాబాద్ |
| 45 | 105990099 | మహమ్మద్ ముజీబుల్లా ఖాన్ | హైదరాబాద్ |
| 46 | 102822418 | అజ్జు సంక్లా | హైదరాబాద్ |
| 47 | 106657190 | రమణ బోయిన యెల్రాజు | హైదరాబాద్ |
| 48 | 107280226 | అబ్దుల్ ఖలీల్ | హైదరాబాద్ |
| 49 | 101153018 | నడిపల్లి రాజ్‌కుమార్ | హైదరాబాద్ |
| 50 | 105219585 | రహమత్ అలీ ఖాన్ | హైదరాబాద్ |
| 51 | 103238600 | మొహద్ రఫే మెహదీ అలీ ఖాన్ | హైదరాబాద్ |
| 52 | 106554329 | చెరుకు పుష్ప | హైదరాబాద్ |
| 53 | 102751414 | చెరుకు మౌనిక | హైదరాబాద్ |
| 54 | 102418825 | గజ్జల చైతన్య రెడ్డి | హైదరాబాద్ |
| 55 | 101683472 | బద్దుల రమేష్ | హైదరాబాద్ |
| 56 | 103929459 | యధుగాని రాజు | హైదరాబాద్ |
| 57 | 100090273 | నీల శ్రీవాణి | హైదరాబాద్ |
| 58 | 102772171 | చావ మురళి | హైదరాబాద్ |
| 59 | 101232199 | కల్వకుంట్ల సరితారెడ్డి | హైదరాబాద్ |
| 60 | 105802843 | పగిల్లా నవీన్ | హైదరాబాద్ |
| 61 | 102223909 | మేరెడ్డి అర్చన రెడ్డి | హైదరాబాద్ |
| 62 | 103399698 | గుడిపూడి నిరీష | హైదరాబాద్ |
| 63 | 106875724 | గంగాదేవి సాంబశివరావు | హైదరాబాద్ |
| 64 | 107169459 | సింగబోయిన మల్లేష్ | హైదరాబాద్ |
| 65 | 101611384 | తిరుమల రవి రాజు | హైదరాబాద్ |
| 66 | 102912970 | వాసపల్లి లలిత | హైదరాబాద్ |
| 67 | 105449190 | మిద్దెల మహేందర్ రెడ్డి | హైదరాబాద్ |
| 68 | 104319335 | నల్లగంటి మల్లేష్ | హైదరాబాద్ |
| 69 | 103618970 | షేక్ సమీర్ | హైదరాబాద్ |
| 70 | 102404795 | రాజ్‌పుత్ రాఘవేంద్ర సింగ్ | హైదరాబాద్ |
| 71 | 102817110 | కిష్టాపూర్ సంజీవులు | హైదరాబాద్ |
| 72 | 102299718 | టి మధు | హైదరాబాద్ |
| 73 | 102930972 | ఆరెపాటి భూలక్ష్మి దేవి | హైదరాబాద్ |
| 74 | 105895784 | అచ్యుత్ రామ్ ఎస్ పి | హైదరాబాద్ |
| 75 | 102915203 | తానాజీ | హైదరాబాద్ |
| 76 | 106175492 | సిద్ధి ఆంజనేయాచారి | హైదరాబాద్ |
| 77 | 106594630 | ధరసింగ్ హిరామన్ జాదవ్ | హైదరాబాద్ |
| 78 | 106746360 | మహ్మద్ రషీద్ | హైదరాబాద్ |
| 79 | 106774866 | కంభంపాటి నాగ ప్రశాంత్ | హైదరాబాద్ |
| 80 | 106626067 | యర్రంశెట్టి హరీష్ బాబు | హైదరాబాద్ |
| 81 | 107025789 | కొండపాటూరి శ్రీనివాసరావు | హైదరాబాద్ |
| 82 | 107061403 | తలారి రాజేంద్ర ప్రసాద్ | హైదరాబాద్ |
| 83 | 107228256 | నాగంకేరి ప్రశాంత్ రెడ్డి | హైదరాబాద్ |
| 84 | 107271777 | చెరుకూరు శ్వేత | హైదరాబాద్ |
| 85 | 104344416 | వడికారి శాంబశివరావు | హైదరాబాద్ |
| 86 | 101725021 | దొంతినేని ప్రమోద్ రావు | హైదరాబాద్ |
| 87 | 106652057 | ఎర్రంశెట్టి మోసెస్ రాజ్ | హైదరాబాద్ |
| 88 | 103951981 | నకరేకర్ గణేష్ మహదేవ్ | జడ్చర్ల |
| 89 | 105492719 | మహ్మద్ ఖమర్ | జడ్చర్ల |
| 90 | 107142961 | షాహేదా | జడ్చర్ల |
| 91 | 102802841 | అమీర్ హుస్సేన్ | కరీంనగర్ |
| 92 | 104421987 | గందె రాజు | కరీంనగర్ |
| 93 | 106875921 | సాంబయ్య మందపల్లి | కరీంనగర్ |
| 94 | 102774687 | నూనె శ్రీనివాస్ | కరీంనగర్ |
| 95 | 105462702 | మహమ్మద్ గౌస్ | కరీంనగర్ |
| 96 | 105511059 | షేక్ మల్లికా | కరీంనగర్ |
| 97 | 105588288 | కాల్వల రవీందర్ | కరీంనగర్ |
| 98 | 106964213 | కాసిపేట మణిరాజ్ | కరీంనగర్ |
| 99 | 102241943 | పాస్తాం కోటయ్య | ఖమ్మం |
| 100 | 103412352 | కుంచె రవి కుమార్ | ఖమ్మం |
| 101 | 103755722 | శీలం మంగమ్మ | ఖమ్మం |
| 102 | 104585670 | పంజాల కోటయ్య | ఖమ్మం |
| 103 | 105622137 | కొర్ర నాగేశ్వరరావు | ఖమ్మం |
| 104 | 103488174 | బానోత్ మానస | ఖమ్మం |
| 105 | 106815534 | భుక్య దేవ దాస్ రాథోడ్ | ఖమ్మం |
| 106 | 104921844 | చెన్నూరి చంద్ర శేఖర్ | ఖమ్మం |
| 107 | 107169561 | బరిగల తిరుపతి రావు | ఖమ్మం |
| 108 | 102934659 | దురిశెట్టి తిరుపతి | కొత్తపల్లి |
| 109 | 105516902 | ముప్పు శ్రీనివాస్ | కొత్తపల్లి |
| 110 | 105617751 | జన్ను సోనీ | కొత్తపల్లి |
| 111 | 104619747 | గండు రాజు | కొత్తపల్లి |
| 112 | 105106766 | బీర్తి స్వప్న | కొత్తపల్లి |
| 113 | 103294040 | సీపతి సాంబయ్య | మంచిర్యాల |
| 114 | 106674020 | శ్రీకాంత్ దబ్బేట | మంచిర్యాల |
| 115 | 106725027 | రాకేష్ రాతిపెల్లి | మంచిర్యాల |
| 116 | 105894907 | కవిరి ప్రమీల | మంచిర్యాల |
| 117 | 106605090 | అల్వాలా సారిక | మేడ్చల్-మల్కాజిగిరి |
| 118 | 105532693 | నవీన్ కుమార్ కందేరి | మేడ్చల్-మల్కాజిగిరి |
| 119 | 106154877 | ఎం శివ శంకర్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 120 | 107214689 | భూమా సురేశ్ రెడ్డి | మేడ్చల్-మల్కాజిగిరి |
| 121 | 103009886 | మహ్మద్ అఫ్తాబ్ హకీమ్ | మోతె |
| 122 | 102145030 | కందూరి ప్రవీణ్ కుమార్ | మోతె |
| 123 | 104339016 | బుర్రా ప్రదీప్ | మోతె |
| 124 | 105531023 | కొత్తకొండ శివ | మోతె |
| 125 | 104310950 | ఉప్పల కనకయ్య | మోతె |
| 126 | 103451130 | మల్యాల రాయమల్లు | మోతె |
| 127 | 103735508 | ముక్తార్ ఖాన్ | మోతె |
| 128 | 101675646 | సల్వేరి రాజేశం | మోతె |
| 129 | 103518047 | వడ్లకొండ సంతోష్ | మోతె |
| 130 | 106413037 | బల్మూరి లక్ష్మణ్ రావు | మోతె |
| 131 | 103584276 | మామిడాల విజయ్ కుమార్ | నర్సాపూర్ |
| 132 | 102905681 | బక్క సుధాకర్ | నర్సాపూర్ |
| 133 | 101833189 | కాసర్ల దుర్గారెడ్డి | నర్సాపూర్ |
| 134 | 104450012 | పెచ్చన్నగారి మహేందర్ రెడ్డి | నర్సాపూర్ |
| 135 | 104159775 | గుడిసె మురళీ కృష్ణ | నర్సాపూర్ |
| 136 | 107188367 | గంగాధారి తిరుపతి | నర్సాపూర్ |
| 137 | 102765227 | నునే ప్రతీప్ | పంగ్రా |
| 138 | 102927183 | కిల్లా అభిజిత్ కుమార్ గౌడ్ | పంగ్రా |
| 139 | 104672185 | యారం సంధ్య రాణి | రంగారెడ్డి |
| 140 | 106099120 | కొండవీటి ముఖేశ్వరరావు | రంగారెడ్డి |
| 141 | 102323516 | కొండబత్తిని విజయలక్ష్మి | రేకుర్తి |
| 142 | 102876924 | MD రహీం అలీ | రేకుర్తి |
| 143 | 101153406 | రాచకొండ ప్రశాంత్ | రేకుర్తి |
| 144 | 103835190 | కొండబత్తిని మురళి | రేకుర్తి |
| 145 | 101229488 | దామోదర్ ఐతా | రేకుర్తి |
| 146 | 101758973 | దొనపాటి ప్రకాష్ రెడ్డి | రేకుర్తి |
| 147 | 102351576 | దొనపాటి నాగ రాణి | రేకుర్తి |
| 148 | 105623841 | మీర్జా ముతుజా బేగ్ | రేకుర్తి |
| 149 | 106302595 | కొండబత్తిని కృష్ణ చాయ్ | రేకుర్తి |
| 150 | 105492720 | రొట్టె నాగరాజు | సంగారెడ్డి |
| 151 | 104262338 | బానోత్ దేవి సింగ్ | సంగారెడ్డి |
| 152 | 105596411 | పోచారం చంద్రకళ | సంగారెడ్డి |
| 153 | 105596412 | పోచారం భాస్కర్ | సంగారెడ్డి |
| 154 | 105600309 | మమేడిపల్లి వినోద్ కుమార్ | సంగారెడ్డి |
| 155 | 106567918 | తలారి నర్సిములు | సంగారెడ్డి |
| 156 | 103661368 | వల్లంపట్ల పాపమ్మ | సూర్యాపేట్ |
| 157 | 106779673 | బైరబోయిన పవన్ | సూర్యాపేట్ |
| 158 | 102751845 | బోరిగం శారద | వరంగల్ |
| 159 | 107296284 | మురహరి అనిత | వరంగల్ |
| 160 | 15052405 | తోట రాజేంద్ర ప్రసాద్ | వరంగల్ |
| 161 | 101456470 | లక్కర్సు రజిని | వరంగల్ |
| 162 | 101927800 | నేలకొండ రాఘవేందర్ రావు | వరంగల్ |
| 163 | 105444994 | భుక్య కళ్యాణ్ | వరంగల్ |
| 164 | 102182100 | బానోత్ కవిత | వరంగల్ |
| 165 | 101903168 | బొజ్జ దేవేందర్ | వరంగల్ |
| 166 | 105484192 | కె స్రవంతి | వరంగల్ |
| 167 | 105192524 | బైరి స్వప్న | వరంగల్ |
| 168 | 103742991 | కుక్కల స్రవంతి | వరంగల్ |
| 169 | 100143152 | కారుకూరి కరుణాకర్ | వరంగల్ |
| 170 | 104900087 | తాడిశెట్టి హర్షిత్ సాయి | వరంగల్ |
| 171 | 103006540 | పీచర స్వర్ణలత | వరంగల్ |
| 172 | 103012978 | ఆముదాల శారద మణి | వరంగల్ |
| 173 | 102786740 | మహ్మద్ హుస్సేన్ షరీఫ్ | వరంగల్ |
| 174 | 103154406 | నిమ్మల దేవేందర్ | వరంగల్ |
| 175 | 105251005 | మార్తా సందీప్ | వరంగల్ |
| 176 | 105465223 | తిప్పారపు చిరంజీవి | వరంగల్ |
| 177 | 105483837 | పుట్టా సుష్మిత | వరంగల్ |
| 178 | 105497156 | కన్నెబోయిన రాకేష్ | వరంగల్ |
| 179 | 105581508 | మహంకాళి అశోక్ | వరంగల్ |
| 180 | 102877420 | బొజ్జ సంజయ్ సేన | వరంగల్ |
| 181 | 103400176 | డ్యూరెనాజ్ | వరంగల్ |
| 182 | 105613333 | M. రుబీనా | వరంగల్ |
| 183 | 103802319 | పడిగె ప్రభాకర్ | వరంగల్ |
| 184 | 103362711 | మహ్మద్ అబ్దుల్ అలీమ్ | వరంగల్ |
| 185 | 106992723 | వస్కుల ఎల్లయ్య | వరంగల్ |
| 186 | 106735872 | మోడెమ్ రమేష్ | వరంగల్ |
| 187 | 105475713 | అక్కపెల్లి భాస్కర్ | వరంగల్ |
| 188 | 105535530 | పాలడుగుల లక్ష్మి | వరంగల్ |
| 189 | 106798324 | గోదావరి శివకుమార్ | వరంగల్ |
| 190 | 106127881 | శంకరభక్తుల సతీష్ | వరంగల్ |

ఈ ప్రచురణ ద్వారా, సంబంధిత రుణగ్రహీతలు/ప్లెడ్జర్‌లకు ఇందుమూలంగా చివరి నోటీసు ఇవ్వబడింది మరియు రీకాల్ చేయబడిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, వడ్డీ మరియు అన్ని ఛార్జీలతో వెంటనే లేదా ఏ విధంగానైనా షెడ్యూల్ చేయబడిన వేలం తేదీకి ముందుగా చెల్లించవచ్చు లేదా ఏ విధంగానైనా విఫలమైతే ఆభరణాలు వేలం వేయబడతాయి. షెడ్యూల్ చేయబడిన వేలం తేదీలో అత్యధిక బిడ్డర్‌కు వేలం వేయబడని వస్తువులు తదుపరి నోటీసు లేకుండా మరే ఇతర రోజు(ల)లో వేలం వేయబడతాయి. వేలంలో పాల్గొనడం మరియు బిడ్‌ల అంగీకారం DCB బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది. వేలం **“ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా”, “అక్కడ ఏమున్నదో అది”, “అక్కడ ఏముంటే అది”** మరియు **“నో రీకోర్స్ బేసిస్”** మరియు ఆభరణాలు లేదా వాటి వేలానికి సంబంధించిన ఏవైనా క్లెయిమ్‌లు, వివాదాలు, అభ్యంతరాలకు DCB బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు. **బిడ్డర్లు వేలంలో పాల్గొనడానికి, వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం దయచేసి** https://egold.auctiontiger.netని సందర్శించవచ్చు.

**తేదీ: 24/02/2025**

సం/-**అధీకృత అధికారి,** DCB బ్యాంక్ లిమిటెడ్

## బీజెపి రాష్ట్రఅధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డిని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) : బీజెపి రాష్ట్రఅధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలను నర్సంపేటలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్రా అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ల తల్లి గారైన గోగుల జయశ్రీ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని నేడు నర్సంపేటలోని వారి స్వగృహం నందు జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బీజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి , రత్నం సతీష్ షా ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానులు ధ్యానులు పట్టబద్రుల ఆశీర్వాదంతో ఆల్ ఫోర్స్ నరేందర్‌రెడ్డి గెలుపు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా .అదిలాబాద్ జ్ఞానులు ధ్యానులు, పట్టభద్రులు సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టభద్రుల యొక్క భద్రత కోసం అభివృద్ధి కోసం సంక్షేమం కోసం భావితరాల భవిష్యత్తు కోసం ప్రసంగించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తదన అనంతరం ప్రచారంలో భాగంగా అదిలాబాద్ కళాశాల ప్రాంగణంలో పట్టభద్రుల సమక్షంలో ఉమ్మడి మెదక్, నిజాంబాద్ అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అదిలాబాద్ జిల్లాలో ఉన్న పట్టబద్రులందరూ అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు అత్యధిక మెజారిటీతో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం క్రమ సంఖ్య రెండు పై ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ కార్పొరేషన్ ఇండస్ట్రియల్ చైర్మన్ శ్రీ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి పట్టభద్రుల యొక్క సంక్షేమం కోసం ఉపాధి కల్పన కోసం పనిచేసే విధానాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టభద్రులందరూ ప్రత్యేక చొరవ తీసుకొని కాంగ్రెస్ పార్టీని బలపరిచి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ యొక్క ప్రచారంలో పాల్గొన్న పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ సాయ గౌడ్ మెదక్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య, యువ నాయకులు జయరాజ్, అదిలాబాద్ పట్ట బదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు నవసమాజ నిర్మాతలుగా ఎదగాలి

✻ కైరళి స్కూల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

✻ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 23 (సాక్ష్యం న్యూస్)** విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి నవసమాజ నిర్మాతలుగా ఎదగాలని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలో బంగారుగడ్డలోని కైరళి స్కూల్ లో 2015 నుంచి 2021 వరకు సెవెంత్ క్లాస్ ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హమీద్ షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పూర్వ విద్యార్థులను సమీకృతం చేసి కార్యక్రమాన్ని నిర్వహించిన కరస్పాండెంట్ షేక్ అహ్మద్, పూర్వ ఉపాధ్యాయుడు, ఆర్గనైజర్ బాబా షర్ఫోద్దీన్ లను ఈ సందర్భంగా హమీద్ షేక్ అభినందించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం మరింత పెంపొందుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత భావి పౌరులని అభివర్ణించారు. ప్రతి విద్యార్థి వారి యొక్క తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, ఆపదలో సాయం చేసిన ఆపన్నులను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దని కోరారు. కైరళి స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ మెరుగైన ఫలితాలను కనబరుస్తున్నారని అన్నారు. నాణ్యమైన విద్యకు కైరళి స్కూల్ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అభివర్ణించారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులను వారి టీచర్స్ అకాడమిక్ తో పాటు క్రీడల్లోనూ మెరికల్లా తీర్చి దిద్దుతున్నారని ప్రశంసించారు. రానున్న రోజుల్లోనూ కైరళి స్కూల్ విద్యార్థులు మరెన్నో విజయాలను సాధించాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, కైరళి స్కూల్ టీచర్స్ రహీమున్నీసా, రేష్మా, నసీమున్నీసా, బీపాషా, సంధ్యా, కైరళి స్కూల్ పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన మంత్రి సీతక్క



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 23(సాక్ష్యం న్యూస్): ములుగు లీలా గార్డెన్ లో హనంకొండ డీఎం& హెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య కుమారుడి వివాహానికి ఇంచర్ల ఎం ఆర్ గార్డెన్ లో తొడుసు వేణు యాదవ్ వివాహానికి నర్సింగ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పుణ్యమూర్తి సంపత్ చెల్లలు వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్‌కు ఘన సన్మానం



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని భవాని నగర్ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఎన్నో సంవత్సరాల నుండి భవాని నగర్ లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు లేక చాలా ఇబ్బందులు పడేవారు, అట్టి సమస్యలను మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పూర్తిగా నెరవేర్చారని భవాని నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఈ ఐదు సంవత్సరాల కాలంలో చౌటుప్పల్ మున్సిపాలిటీకి వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన తరుణంలో పుర అభివృద్ధిలో నేను కూడా భాగస్వామిని అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యంగా 19వ వార్డులో నన్ను ఆదరించి గెలిపించిన ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా చౌటుప్పల్ ఊర చెరువు సుందరీ కరణ చేయడం, పదవి కాలం అయిపోయిన సందర్భంగా భవాని నగర్ ప్రజలు నన్ను సన్మానించడం ఆనందాన్ని కలిగించిందని, వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో అనమోని గోవిందు, అనుమోని పాండు, సురేష్, శివాజీ, రాకేష్, సంతోష్, శివ, మురళి, రఘుపతి, గఫార్, రోహిత్, అజయ్,సాయితదితరులు పాల్గొన్నారు.

## సాక్ష్యం రిపోర్టర్ ఆధ్వర్యంలో శ్రీశైలం పాదయాత్ర



**దేవరకొండ; నేరడుగొమ్ము; ఫిబ్రవరి 23 (సాక్ష్యం) :** నేరడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామం నుండి శ్రీశైలం వరకు సాక్షం రిపోర్టర్ బోడ ధనయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర .సాక్ష్యం రిపోర్టర్ బోడ ధనయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి ముందల 20 మంది దాక తిమ్మాపురం గ్రామం నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుంది. ఈ పాదయాత్రలో భక్తులకు అల్పాహారం మధ్యాహ్నం భోజనం పాలు పండ్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.ఈ పాదయాత్రలో బోడ దనయ్య యాదవ్. బోడ రాకేష్ కుమార్ యాదవ్. రామ్ చరణ్ తేజ. వంశీ. రమేష్ ఆర్ఎస్ఎస్. చంటి. భక్తులు పాల్గొన్నారు.

# వీడిన రాజలింగమూర్తి హత్యకేసు మిస్టరీ

**ఏడుగురు అరెస్ట్ పరారీలో మరో ముగ్గురు**

**వివరాలు వెల్లడించిన భూపాలపల్లి ఎస్ పి కిరణ్ ఖరే**



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసు లో చిక్కుముడి వీడింది. కేసు మిస్టరీని పోలీసులు చేధించారు. నిందితులను అరెస్టు చేశారు.భూపాలపల్లి ఎస్ పి కిరణ్ ఖరే ఆదివారం ఉదయం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.భూ తగాదాల నేపథ్యంలోనే రేణుకుంట్ల సంజీవ తన బంధు, మిత్రులతో కలిసి రాజలింగమూర్తిని ఈ నెల 19న రాత్రి హత్య చేసినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. ఈ హత్యలో ప్రత్యక్షంగా ఏడుగురు పాల్గొనగా మరో ముగ్గురు ఈ హత్యకు హత్యానంతరం నిందితులకుసహకరించినట్లుగా పోలీసులు గుర్తించారు. రేణుకుంట్ల సంజీవ పింగిలి సేమంత్ అలియాస్ బబ్లూ, మోరే కుమార్, కొత్తూరి కిరణ్ , రేణికుంట్ల కొమురయ్య , దాసరపు కృష్ణ, రేణికుంట్ల సాంబయ్య పాల్గొన్నారు. హత్య తరువాత నిందితులకు సహకరించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కొత్త హరిబాబు పుల్లా నరేష్ చేర్చారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ భూ తగాదానే రాజలింగమూర్తి హత్యకు దారితీసిందని స్పష్టం చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రాజలింగమూర్తికి రేణుకుంట్ల సంజీవ కుటుంబ సభ్యులకు మధ్య భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఎకరం భూమి విషయంలో చాలా రోజులుగా తగదా నడుస్తోంది. ఈ విషయంలో ఇరు వైపులా వారు కూడా కోర్టుకు వెళ్లారు. సంజీవ కుటుంబ సభ్యుల దగ్గర నుంచి మోసపూరితంగా ఎకరం భూమి నుంచి కొంత భాగాన్ని తన పేరు మీదకు రాజలింగం రాయించుకున్నాడని కక్ష పెంచుకున్నారు. తనను మోసం చేసిన రాజలింగమూర్తిని చంపేయాలని సంజీవ్ తరుచూ తన కుటుంబ సభ్యులతో చెప్పారు. రాజలింగమూర్తిని చంపేస్తే వచ్చే భూమిని తామంతా పంచుకుందామని చెప్పడంతో వారు కూడా ఇందుకు అంగీకరించారు.రాజలింగాన్ని చంపాలన్న తన ప్రణాళికని గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా పని చేసిన కొత్త హరిబాబు దగ్గరికి వెళ్లి వివరించగా ఆనా కొడుకుని చంపేయరా..! బెయిల్ ఖర్చులు మిగతావి ఏమైనా ఉన్నా నేను చూసుకుంటాను.. లాయర్ సంజీవరెడ్డి చనిపోయాక వీడు నా వెంటపడుతున్నాడు.. ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర భూమిని నాకు కాకుండా చేయాలని చూస్తున్నాడని సంజీవకు కొత్త హరిబాబు భరోసా ఇచ్చాడు. దాదాపు రెండు నెలల క్రితం సంజీవ, మోరే కుమారులు ఇద్దరు కలిసి వరంగల్ లోని కాశీబుగ్గ ప్రాంతంలో రెండు కత్తులు, ఒక రాడు కొనుగోలు చేసి వాటిని తీసుకొచ్చి సంజీవ ఇంటిదగ్గర దాచిపెట్టుకున్నారు.

**రాజలింగమూర్తి కదలికల పై రెక్కి :** ఈ విషయంలో కొద్ది రోజులుగా రాజలింగమూర్తి కదలికల పై రెక్కి నిర్వహిస్తూ వస్తున్నాడు.. ఇందుకోసం కత్తులను, రాడ్లను కొనుగోలు చేసి ఇంట్లో పెట్టుకున్నాడు. సంజీవ ఈ నెల 19న కోర్టులో పేషీకి వెళ్లగా అక్కడ రాజలింగమూర్తి కూడా కనబడ్డాడు. దాంతో ఇది వరకే చర్చించిన తన బంధుమిత్రులకు ఫోన్ చేసి ఈరోజు ఎలాగైనా రాజలింగమూర్తిని చంపుదామని వారికి చెప్పాడు. అందుకోసం దాసరి కృష్ణ, నరేష్ లకు రాజలింగమూర్తి కదలికలు గమనించి వెంట వస్తూ మాకు సమాచారం ఇవ్వవలసిందిగా సంజీవ కోరాడు. సంజీవ, కొత్తూరి కిరణ్, మోరే కుమార్లతో పాటు బబ్లులు సంజీవ్ ఇంటిదగ్గర దాచిన కత్తులు, రాడులను తీసుకొని రాజలింగమూర్తి ఇంటికి సమీపంలో కాపు కాశారు. బుధవారం రాత్రి 06:45 గంటల ప్రాంతంలో రాజలింగం అంబేద్కర్ సెంటర్ దగ్గర నుంచి కేర్ మెడికల్ షాప్ నుంచి మోటార్ సైకిల్ మీదబయలుదేరి తన ఇంటికి వెళ్తుండగా ఇదే విషయాన్ని దాసరి కృష్ణ, సంజీవ మిగతా వాళ్లకు తెలియజేశాడు.రాజలింగమూర్తి తన ఇంటికి సమీపంలోకి చేరి టర్నింగ్ వద్దకు రాగానే ఒక్కసారిగా బండికి అడ్డం తిరిగారు. వెంటనే రాజలింగమూర్తి కళ్లల్లో కారంచల్లి రాడ్లతో దాడి చేశారు. వెంట తెచ్చుకున్న కత్తులతో పొట్ట, మెడ భాగంలో పొడిచారు. తీవ్ర గాయాలతో రాజలింగమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయాడని నిర్ధారించుకున్నాకే అక్కడ నుంచి నలుగురు వెంట తెచ్చుకున్న మోటార్ సైకిళ్ల పైన పరారయ్యారు. రేణిగుంట్ల సంజీవ, బబ్లు ఇద్దరు ఒకే బైక్ మీద 5 ఇన్క్లయిన్ మెయిన్ రోడ్ ద్వారా పరకాల వైపు పారిపోయారు. అటు వైపుగా వెళ్తుండగా శ్యామ్ నగర్ స్టేజ్ వద్ద తన సమీప బంధువయిన కల్వల శ్రీనివాస్ ఆగి ఉండడాన్ని గమనించి తన వద్దకు వెళ్లి తన ఫోన్ స్విచ్ ఆఫ్ ఇంటికి కాల్ చేసుకోవాలని శ్రీనివాస్ ఫోన్ తీసుకొని కొత్త హరిబాబుకు కాల్ చేసి మాట్లాడాడు. భయంతో అక్కడి నుంచి సంజీవ్, బబ్లూ పరకాల వైపు వెళ్ళిపోయారు.హత్య అనంతరం వీరందరు మోటార్ సైకిల్ పై అక్కడి నుంచి పరారయ్యారు. ఆదివారం ఉదయం 5 ఇంక్లైన్ చెక్ పోస్ట్ సమీపంలో నిందితులు ఏడుగురు కలుసుకుని ఉండగా విశ్వసనీయ సమాచారంతో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం 06:30 గంటలకి అందరూ కలుసుకొని డబ్బులు సమకూర్చుకొని పోలీసు వారికి దొరకకుండ ఎక్కడికైనా పారిపోవాలని మాట్లాడుకున్నట్లు విచారణలో తేలింది. విచారణలో అంగీకరించారు.హత్యకు ఉపయోగించిన నేరాన్ని 5 మోటార్ సైకల్ లను, 7 మొబైల్ లను, 2 కత్తులను, 1 ఇనుప రాడ్ ని, రక్తపు మరకలుగల బట్టలను పంచనామా అనంతరం స్వాధీనం చేసుకున్నారు. పరారైన నిందితులను పట్టుకోడానికి ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయని ఎస్పీ వెల్లడించారు. ఈ కేసును భూపాలపల్లి ఇన్స్పెక్టర్ డి. నరేష్ కుమార్ నేతృత్వంలో పోలీసు బృందం విజయవంతంగా చేదించిందని తెలిపారు. సీఐ నరేష్ కుమార్ నేతృత్వంలో పోలీసు బృందాన్ని ఈ సందర్భంగా ఎస్ పీ అభినందించారు.

## మోక్షప్రాప్తికి గుర్తుగా ఏర్పాటుచేసిన పండుగ శివరాత్రి



**కోదాడ ఫిబ్రవరి 23( సాక్ష్యం):** ప్రతి మనిషి జీవితంలో అత్యంత విలువైన మోక్షాన్ని పొందేందుకు అప్రమత్తంగా ఉండాలని తెలిపేలా పెద్దలు ఏర్పాటుచేసిన పండుగ శివరాత్రి అని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్జీఓస్ కాలనీలో ఇంటింటికి తిరిగి ధర్మ ప్రచారం చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన సుబోధ, దేవాలయ రహస్యాలు, మన పండుగలు గ్రంథాల్లో తెలుపబడిన జ్ఞానం ప్రకారం మాయకు గుర్తుగా పగలు, దేవుడికి గుర్తుగా రాత్రిని భావిస్తూ, త్రిగుణ రహితుడైన దేవుడిలో కలిసిపోవాలని కోరుకుంటూ బీజాక్షరాలైన "శివ" అని స్మరిస్తూ రాత్రి మొత్తం జాగరణ చేసేలా శివరాత్రి పర్వదినం ఏర్పాటుచేశారన్నారు. ఇప్పుడు ధర్మాల స్థానంలో అధర్మాలు వచ్చిచేరాయన్నారు. ఈశ్వరుడు, శివ అనే పదాలు ఒక రకమైన అర్థాన్ని సూచిస్తే, శంకరుడు అంటే పేరు, రూపం, గుణ క్రియలు ఉన్న త్రిమూర్తుల్లో ఒకడన్నారు. శంకరుడికి భార్య, పిల్లలు కుటుంబం ఉన్నాయన్నారు. శంకరుడు సైతం జ్ఞానం తెలుసుకొని చర్మాసనంపై యోగం ఆచరిస్తూ మనస్సును ఈశ్వరుడిపై నిలిపాడని ఫోటోల ద్వారా తెలుస్తుందన్నారు. ఈశ్వరుడు అంటే పేరు, రూపం, పని లేని దేవుడికి గుర్తు అన్నారు. పూర్వం జ్ఞానం తెలిసిన పెద్దలు ఈశ్వర అని సంబోధిస్తూ ఆకారం లేని లింగంపై పుష్పం ఉంచి భక్తితో నమస్కరిస్తే, పూర్వం పూర్తిజ్ఞానం తెలియనివారు శివ అంటూ స్మరించుకునేవారన్నారు. ఇప్పుడు ఏ పేరు ఎందుకు పిలుస్తున్నారో తెలియదన్నారు. శంకరుడు, శివ అంటే ఒకటే అని అనుకోవడంతో పాటు భావవిరుద్ధంగా ఈశ్వర లింగాన్ని గర్భగుడిలో ఉంచి శివరాత్రి రోజు విపరీతంగా అభిషేకాలు, పూజలు చేస్తూ అర్థం లేకుండా చేశారన్నారు. భారతదేశంలోని పెద్దలు ఏ ఉద్దేశ్యంతో ఈశ్వర లింగాన్ని ఏర్పాటుచేశారో తెలుసుకోవాలంటే ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన గ్రంథాలు తప్పకుండా చదవాలని విజ్ఞప్తి చేశారు.

# కాలేయ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దు

✻ కోదాడలో ఉచిత లివర్ క్యాంప్ ప్రారంభం.

✻ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ మట్టా రాకేష్



**కోదాడ ఫిబ్రవరి 23 (సాక్ష్యం):** గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ కాలేయ వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మట్టా రాకేష్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల కేర్ డయాగ్నస్టిక్ అండ్ స్కాన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత లివర్ క్యాంపు కార్యక్రమంలో వారు పాల్గొని రోగులకు ఉచితంగా ఓపి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి మందులను అందించారు. సూర్యాపేట జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా ఈ ఆర్ సి పి సౌకర్యంతో ఎస్వీఆర్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గత ఆరు సంవత్సరాలుగా కిడ్నీ వైద్య రంగంలో సేవలందిస్తూ ఇప్పుడు గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చామని ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు. ఉచితంగా ఓపి 5000 రూపాయల విలువ చేసే ఫైబ్రో స్కాన్, రక్త పరీక్షలు జరిపి రోగులకు సేవలు అందించినందుకు గాను డాక్టర్ మట్టా రాకేష్ కేర్ డయాగ్నస్టిక్ నిర్వాహకులను పలువురు అభినందించారు

## కనుల పండువగా శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం



**కోదాడ ఫిబ్రవరి 23 ( సాక్ష్యం):** కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో గల శ్రీ అభయాంజనేయ స్వామి 22వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్త జన సమూహం లో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు పీటలపై కూర్చొని ఆలయ అర్చకులు శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కాగా వార్షికోత్సవానికి భక్తులు భారీగా హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రా రంభించారు ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ కుసుమఎర్నేని బాబు, ఆలయ కమిటీ అధ్యక్షులు కుర్రి గోపయ్య, ఉపాధ్యక్షులు మల్లు సైదిరెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాసరావు, గౌరవా అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు,చిత్తలూరి శివయ్య, మల్లు నాగిరెడ్డి, వనపర్తి రామయ్య, మల్లు జగన్నాథరెడ్డి స్థానికులు భక్తులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టుభద్రల టీచర్ల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిని మెజారిటీతో గెలిపించాలన్నారు పట్టు భద్రులు విలువైన ఓటును వృధా చేయకుండా అభివృద్ధిని సాధించే వారికి ఓటు వేయాలన్నారు ఈ కార్యక్రమంలో మురళి యాదవ్ నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గుత్తి శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోవూరు సంగమేశ్వర్ మెదక్ పార్లమెంట్ కన్వేర్ ఓదెల మాణిక్ రావు జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీశైలం యాదవ్ ఓబిసి యువమోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ పూల వెంకటేశం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ రాజ్ బిజెపి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా లేబర్ కమిషనర్ రవీందర్ రెడ్డితో 2వ సారి భేటీ దేశ్ పాండే

**సాక్ష్యం న్యూస్,సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా సదాశివాపేట మండల పరిధిలో లో గల ఎం ఆర్ ఎఫ్ కంపెనీలో పనిచేస్తున్న సుమారు 350 మంది కార్మికులను విధుల నుంచి తొలగించడంతో కార్మికుల పక్షాన సంగారెడ్డి జిల్లా లేబర్ కమిషనర్ తో ఎంఆర్ఎఫ్ యజమానుల డిమాండ్లను కార్మిక సమస్యల డిమాండ్లను విచారించడం జరిగింది తేది 28-2-2025 తారీకు నాడు పరిష్కారం తెల్చుతామని కంపెనీ యజమాన్యం తెలుపడం జరిగింది కార్మికులకు న్యాయమైన డిమాండ్లులను పరిష్కరించాలని కంపెనీ యజమానికి తెలియజేసిన దేశ్ పాండే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో భక్తులకు ఏర్పాట్లు

✻ ఆలయ ఈవో చంద్రశేఖర్



**సాక్ష్యం (పాపన్నపేట,ఫిబ్రవరి 23):** మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానంలో జరిగే మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు చేస్తునట్లు ఆదివారం ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.ఆలయ పరిసరాలు పరిశుభ్రం చేశామని,మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వసతులు కల్పించామన్నారు.భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు తిరుగుత యాని, మహా వన జాతరకు భక్తులు విచ్చేసి వనదుర్గమ్మను దర్శించుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీస్ ,పంచాయతీ రాజ్,విద్యుత్ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఈ పనులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## తెలంగాణలో బురహాన్ పురం ఊరు పేరు నిలబెడతా


**యువ నిర్మాత శివప్రసాద్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 సాక్ష్యం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పురం గ్రామ వాస్తవ్యులు చంద్రమౌళి తనయులు శివ ప్రసాద్, హరి ప్రసాద్ లా ఆధ్వర్యంలో నిర్మించి దర్శకత్వం చేసిన రారాజు సినిమాను మార్చి ఏడవ తారీఖున విడుదల చేయడం జరుగుతుంది... కావున మహబూబాబాద్ జిల్లాలోని యువత, విద్యావంతులు,మేధావులు అందరూ కూడా సినిమాను వీక్షించి మన ప్రాంతం నుండి సినిమాలు తీసే స్థాయికి ఎదిగిన చంద్రమౌళి తనయులు నిర్మించి దర్శకత్వం చేసిన సినిమాను అందరూ చూసి ఆశ్వీరదించగలరు.సినిమా రంగం చరిత్రలోనే మొట్టమొదటిసారిగా కథానాయకుడు,కథానాయిక, సినిమా ఆర్టిస్టులు లేకుండానే ఎవరి ముఖా చిత్రాలు కనిపించకుండానే కేవలం కథ కథనంపై ఆధారపడి సినిమాను నిర్మించడం జరిగింది.

# గోళ్ల అందానికి.. ఆరోగ్యానికి..!





**గోళ్ల అందాన్ని పెంచడం మాటెలా ఉన్నా.. అవి పరిశుభ్రంగా లేకపోతే మాత్రం వివిధ అనారోగ్యాల్ని మోసుకొస్తాయంటున్నారు నిపుణులు. అందుకే వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే అటు గోళ్ల అందమూ ఇనుమడిస్తుంది.. ఇటు ఆరోగ్యంగానూ ఉండచ్చు.. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..**

గోళ్ల అందాన్ని పెంచడం మాటెలా ఉన్నా.. అవి పరిశుభ్రంగా లేకపోతే మాత్రం వివిధ అనారోగ్యాల్ని మోసుకొస్తాయంటున్నారు నిపుణులు. అందుకే వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే అటు గోళ్ల అందమూ ఇనుమడిస్తుంది.. ఇటు ఆరోగ్యంగానూ ఉండచ్చు.. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..

**తేమనందించాలి!**

మానిక్యూర్‌లో భాగంగా గోళ్లను ట్రిమ్ చేయడం, షేప్ చేయడం, మర్దన చేయడం, పాలిష్ వేసుకోవడం.. ఇవన్నీ ఎలాగైతే కచ్చితంగా పాటిస్తామో.. అలాగే గోళ్లకు తేమనందించడమూ ముఖ్యమే అంటున్నారు నిపుణులు. ఇందుకోసం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్లు/నూనెలు దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి నెయిల్ క్యుటికల్ దగ్గర్నుంచి బయటివైపు నెమ్మదిగా, మృదువుగా మసాజ్ చేయాల్సి ఉంటుంది. తద్వారా ఏ కాలంలోనైనా గోళ్లు పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇన్ఫెక్షన్ల బెడదా ఉండదు.

**పాలిష్ మంచిదే!**

నెయిల్ పాలిష్‌లో ఉండే వివిధ రకాల రసాయనాలు గోళ్ల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయనుకుంటారు కొందరు. కానీ ఈ భావన సరికాదట! ఎందుకంటే.. పదే పదే చేతులు నీళ్లలో తడవడం, ఇతర పనుల రీత్యా.. గోళ్లపై ప్రతికూల ప్రభావం పడకుండా నెయిల్ పాలిష్ రక్షణ కవచంలా పనిచేస్తుందని చెబుతున్నారు నిపుణులు. అంతేకాదు.. నిర్ణీత వ్యవధుల్లో దీన్ని తొలగించుకోవడం, ఇందుకోసం ఎసిటోన్ రహిత నెయిల్ పాలిష్ రిమూవర్‌ని ఉపయోగించడం శ్రేయస్కరం అని చెబుతున్నారు. అలాగే పాలిష్ ఎక్కువ రోజులు మన్నాలంటే.. ఇంటి పనులు, గార్డెనింగ్ పనులు చేసే క్రమంలో గ్లోవ్స్ ధరించడమూ ముఖ్యమే!

**అందుకోసం పది నిమిషాలు!**

రోజూ మనం ఎన్నో రకాల పనులు చేస్తుంటాం.. ఈ క్రమంలో చేతుల్ని శుభ్రం చేసుకున్నంత శ్రద్ధగా గోళ్లను క్లీన్ చేసుకోం. ఈ నిర్లక్ష్యమే వివిధ రకాల వైరల్ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. అందుకే గోళ్లను తరచూ శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు. ఈ క్రమంలో ఒక బౌల్‌లో నీళ్లు తీసుకొని అందులో టీస్పూన్ బేకింగ్ సోడా, టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమంలో గోళ్లను పది నిమిషాల పాటు ముంచి ఉంచాలి. ఆపై నెయిల్ క్లీనింగ్ బ్రష్‌తో మృదువుగా రుద్ది శుభ్రం చేస్తే వాటిలో ఇరుక్కున్న సూక్ష్మ క్రిములు, మురికి సమూలంగా తొలగిపోతాయి.

**'బయోటిన్' తప్పనిసరి!**

మనం చేసే పనులే కాదు.. తీసుకునే ఆహారం కూడా గోళ్ల ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో బయోటిన్ (బి విటమిన్) అధికంగా ఉండే ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. గుడ్డులోని పచ్చసొన, నట్స్, గింజలు, చిలగడ దుంప, పుట్టగొడుగులు, అరటిపండ్లు, బ్రకలీ.. వంటి వాటిలో బయోటిన్ పుష్కలంగా లభిస్తుంది. అవసరమైతే నిపుణుల సలహా మేరకు దీన్ని సప్లిమెంట్స్ రూపంలోనూ తీసుకోవచ్చు.

**ఇవి కూడా!**

తడిసిన ప్రతిసారీ చేతుల్ని ఎలాగైతే పొడిగా తుడుచుకుంటామో.. గోళ్లనూ అలాగే పొడిగా తుడుచుకోవాలి. ఆపై మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి!
పదే పదే గోళ్లు కొరకడం వల్ల గోళ్లు డ్యామేజ్ అవడంతో పాటు వాటిలోని మురికి కడుపులోకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ అలవాటు మానుకోవడమే మంచిదంటున్నారు నిపుణులు.
సాధారణంగా మన ఇళ్లలో అందరం ఒకే నెయిల్ కట్టర్/నెయిల్ క్లిప్ ఉపయోగించడం అలవాటు. కానీ దీనివల్ల క్రిములు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అందుకే ఎవరి కట్టర్ వారికి వేరుగా ఉండడమే మేలంటున్నారు. ఒకవేళ ఉపయోగించాల్సి వస్తే గోరువెచ్చటి నీటిలో ముందుగా కట్టర్‌ను శుభ్రం చేసి పొడిగా తుడిచిన తర్వాతే వాడడం ఉత్తమమని చెబుతున్నారు.ఇలా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇన్ఫెక్షన్లు వేధిస్తున్నా, గోళ్ల రంగు మారినా, పొడిబారిపోయినట్లు అనిపించినా.. నిపుణుల్ని సంప్రదించి సరైన చికిత్స తీసుకోవడం మంచిది.

# జుట్టుకు జీవం పోస్తాయివి!



జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా, అలల మాదిరిగా.. ఇలా ఎలా పడితే అలా మార్చుకోవడానికి ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు మార్కెట్లో దొరికే వివిధ రకాల హెయిర్‌స్టైలింగ్ టూల్స్ ఉపయోగిస్తున్నారు. అయితే వీటి వల్ల జుట్టు అప్పటికప్పుడు అందంగా కనిపించచ్చు.. కానీ వీటి నుంచి వెలువడే అధిక వేడి కారణంగా కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బ తింటుందని చెబుతున్నారు నిపుణులు.జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా, అలల మాదిరిగా.. ఇలా ఎలా పడితే అలా మార్చుకోవడానికి ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు మార్కెట్లో దొరికే వివిధ రకాల హెయిర్‌స్టైలింగ్ టూల్స్ ఉపయోగిస్తున్నారు. అయితే వీటి వల్ల జుట్టు అప్పటికప్పుడు అందంగా కనిపించచ్చు.. కానీ వీటి నుంచి వెలువడే అధిక వేడి కారణంగా కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బ తింటుందని చెబుతున్నారు నిపుణులు. చివర్లు చిట్లిపోవడం, జుట్టు పొడిబారిపోవడం, గడ్డి లాగా తయారవడం, తెగిపోవడం.. వంటి సమస్యలొస్తాయంటున్నారు. అయితే ఇలా వేడి కారణంగా దెబ్బతిన్న జుట్టును తిరిగి పూర్వపు స్థితికి తెచ్చుకోవాలంటే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

**కొబ్బరి నూనె మాస్క్‌తో..!**


తేమ కోల్పోయి పొడిబారిన జుట్టును తిరిగి రిపేర్ చేయడానికి కొబ్బరినూనె చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఇది జుట్టు కోల్పోయిన తేమను తిరిగి అందించి వెంట్రుకలు కుదుళ్ల నుంచి బలంగా పెరిగేలా చేస్తుంది. ఇందుకోసం.. ఒక టేబుల్‌స్పూన్ ఆర్గన్ ఆయిల్, రెండు టేబుల్‌స్పూన్ల కొబ్బరి నూనెలో.. ఒక విటమిన్ 'ఇ' క్యాప్సూల్, కొద్దిగా షియా బటర్ వేసి.. వీటన్నింటినీ బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి గంట తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేయడం వల్ల వేడి వల్ల డ్యామేజ్ అయిన జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటుంది.. ఈ చిట్కా జుట్టు రాలడాన్ని తగ్గించడంలోనూ సమర్థంగా పనిచేస్తుంది.

**మీది కర్లీ హెయిరా?**

ఉంగరాల జుట్టున్న వారి వెంట్రుకలు సాధారణంగానే పొడిబారినట్లుగా, గడ్డిలాగా కనిపిస్తాయి. అలాంటి వారు తమ జుట్టుకు హీటింగ్ ఉత్పత్తుల్ని వాడితే అది మరింత డ్యామేజ్ అవుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే ఎప్సం సాల్ట్ చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం.. కండిషనర్, ఎప్సం సాల్ట్.. రెండింటినీ సమపాళ్లలో తీసుకొని కొద్దిగా వేడిచేయాలి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ మిశ్రమాన్ని కుదుళ్లు, జుట్టుకు పట్టించాలి. ఆపై అరగంట పాటు అలాగే ఉంచుకొని.. చల్లటి నీళ్లతో కడిగేస్తే సరిపోతుంది. ఈ చిట్కా వల్ల పొడిబారిన కుదుళ్లు, జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటాయి.

**కెఫీన్‌తో రిపేర్!**

బ్లో డ్రయర్స్, ఇతర హెయిర్‌స్టైలింగ్ టూల్స్ వల్ల జుట్టు చిక్కులు కడుతుంది. ఇలాంటి జుట్టును రిపేర్ చేయడం టీతోనే సాధ్యమంటున్నారు నిపుణులు. ఇందుకోసం ముందుగా.. కొన్ని తేయాకులు/టీ పొడిని నీటిలో వేసి మరిగించాలి. ఈ మిశ్రమం చల్లారాక జుట్టు, కుదుళ్లపై నుంచి పోసి.. ఆపై జుట్టుకు టవల్ చుట్టేయాలి. ఇలా ఇరవై నిమిషాల పాటు ఉంచుకొని ఆపై చల్లటి నీటితో తలస్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ టీ మిశ్రమంలోని కెఫీన్ జుట్టుకు, కుదుళ్లకు సహజసిద్ధమైన తేమను అందిస్తుంది. తద్వారా జుట్టు సిల్కీగా తయారై.. చిక్కులు కట్టకుండా జాగ్రత్తపడచ్చు.



## ఇలా నిద్రపోతే మొటిమలొస్తాయట!

నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

వాటిని మారుస్తున్నారా?

దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చే విషయంలో చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. కానీ ఈ నిర్లక్ష్యమే మొటిమలు రావడానికి ప్రధాన కారణమవుతుందంటున్నారు నిపుణులు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం.. తప్పనిసరి! అలాగే ఒకరు ఉపయోగించిన దిండ్లు మరొకరు వాడకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే. ఫలితంగా మొటిమల సమస్యకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

మేకప్ తొలగించుకోకపోయినా..!

నిద్రించే సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఫలితంగా సౌందర్యం ఇనుమడిస్తుంది. అయితే ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే.. నిద్రపోయే ముందు చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు. కొంతమంది ఓపిక లేదనో, నిర్లక్ష్యంతోనో.. మేకప్ తొలగించకుండా లేదంటే పైపైన తొలగించుకొని నిద్రపోతారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. కాబట్టి ఈ సమస్య రాకుండా ఉండాలంటే.. మేకప్ పూర్తిగా తొలగించుకున్నాకే నిద్రపోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే చర్మానికి రక్తప్రసరణ కూడా మెరుగై.. మేను కాంతివంతంగా మారుతుందంటున్నారు.

# చిన్న వయసులోనే ముడతలు.. ఎందుకిలా?



వయసు పెరిగే కొద్దీ చర్మం ముడతలు పడడం సహజమే! అయితే కొంతమందికి చిన్న వయసులో ఉండగానే ముఖంపై ముడతలు, గీతలు కనిపిస్తుంటాయి. మరీ ముఖ్యంగా నుదుటి మీద కనిపించే గీతల కారణంగా చాలామంది అసౌకర్యంగా ఫీలవుతుంటారు. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు. వయసు పెరిగే కొద్దీ చర్మం ముడతలు పడడం సహజమే! అయితే కొంతమందికి చిన్న వయసులో ఉండగానే ముఖంపై ముడతలు, గీతలు కనిపిస్తుంటాయి. మరీ ముఖ్యంగా నుదుటి మీద కనిపించే గీతల కారణంగా చాలామంది అసౌకర్యంగా ఫీలవుతుంటారు. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు.

**కారణాలేమిటి?**

సాధారణంగా వయసు పెరిగే కొద్దీ చర్మం పొడిబారి మృదుత్వాన్ని కోల్పోతుంది. ఈ ప్రభావంతో నుదుటిపై సన్నని గీతలు ఏర్పడడంతో పాటు కళ్ల చుట్టూ ఉండే చర్మం ముడుచుకుపోతుంది. అయితే కొంతమందికి చిన్న వయసులోనే నుదుటిపై గీతలు, ముడతలు కనిపిస్తుంటాయి. వాటిని 'ప్రిమెచ్యూర్ రింకిల్స్' అంటారు.
బాగా తెల్లగా ఉన్న వారిలో, చర్మం పల్చగా ఉన్న వారిలో ఇవి చిన్న వయసులోనే మొదలవుతాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఎండలో ఎక్కువగా తిరిగే వారిలో, కొందరిలో వంశపారంపర్యంగానూ ఈ సమస్యలు ఎదురవుతాయట!
ఇక చాలామంది చీటికీ మాటికీ నుదురు చిట్లిస్తుండడం, అదే పనిగా కనుబొమ్మల్ని పైకి ఎగరేయడం వంటివి చేస్తుంటారు.. అలాంటివారిలోనూ ఇవి పిన్న వయసులోనే వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అలాగే పొడి చర్మతత్వం ఉన్న వారు, సౌందర్య పద్ధతుల్లో భాగంగా తరచూ బ్లీచ్ వాడే వారిలో ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతుందట!

**సహజ చిట్కాలతో..**

ఈ సమస్యకు కొన్ని చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ, పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటించడం ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా దీన్ని నివారించుకోవచ్చంటున్నారు సౌందర్య నిపుణులు.

**తగినన్ని నీళ్లు తాగాలి!**

శరీరానికి సరిపడా నీటిని తీసుకోకపోతే చర్మం పొడిబారే ప్రమాదముంది. ఫలితంగా నుదుటి మీద పెద్ద పెద్ద గీతలు, ముడతలు ఏర్పడతాయి. దీంతో పిన్న వయసులోనే వయసు మళ్లిన వారిలా కనిపిస్తారు. ఈ సమస్య పెరగకుండా ఉండాలంటే తగినన్ని నీళ్లు తాగాలి. అలాగే వర్కవుట్లు చేసేవారు త్వరగా డీహైడ్రేషన్ బారిన పడే అవకాశం ఉంది కాబట్టి అలాంటి వారు మరింత ఎక్కువగా నీళ్లు తాగాలి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు, నిమ్మరసం, ఇతర పండ్ల రసాలను కూడా తీసుకోవచ్చు.

**బయటికి వెళ్లే ముందు..**

చర్మంపై ఎండ ఎక్కువగా పడితే కొలాజెన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఫలితంగా నుదుటి మీది చర్మం కమిలిపోయి నల్లగా మారుతుంది. దీంతో ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకే ఎండలోకి వెళ్లే ముందు తప్పనిసరిగా సన్‌స్క్రీన్ లోషన్ అప్లై చేసుకోవాలి. ఇక కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి సూర్యరశ్మిలోని అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని సంరక్షిస్తాయి. అంతేకాదు.. నుదుటి మీది ముడతలు కనిపించకుండా చేస్తాయి. అందుకే కలబందతో చేసిన ప్యాక్స్ వేసుకోవడం మంచిది.

**ఒత్తిడికి దూరంగా!**

విపరీతమైన ఆందోళన, ఒత్తిడి వల్ల కూడా నుదుటిపై ముడతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అందుకే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో పెట్టుకోవచ్చు. ఈ క్రమంలో యోగా, మెడిటేషన్, వర్కవుట్లను రోజూ సాధన చేయాల్సి ఉంటుంది. సంపూర్ణ పోషకాహారం తీసుకోవడంతో పాటు రోజూ ఏడెనిమిది గంటలు ఎలాంటి అంతరాయం లేకుండా నిద్రపోవాలి.



## వీటిని రోజూ వాడకూడదట..!

తమ సౌందర్య పోషణలో రకరకాల ఉత్పత్తులను భాగం చేసుకుంటారు అమ్మాయిలు. అయితే కొన్ని ఉత్పత్తులను రోజూ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాల కంటే హానే ఎక్కువగా ఉంటుందంటున్నారు సౌందర్య నిపుణులు. ఇంతకీ ఆ ఉత్పత్తులేంటి? వాటి వల్ల తలెత్తే సమస్యలేంటి? తెలుసుకుందాం రండి..
డ్రై షాంపూ, ప్రైమర్, మెడికేటెడ్ లిప్‌బామ్, డీప్ కండిషనర్, ప్రొటీన్ అధికంగా ఉండే కేశ సంబంధిత ఉత్పత్తులు, ఎక్స్‌ఫోలియేటింగ్ ఉత్పత్తులు.. ఇలా చెప్పుకుంటూ పోతే అమ్మాయిలు సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే ఉత్పత్తుల జాబితా పెద్దదే! అయితే కొన్ని ఉత్పత్తులను మాత్రం రోజూ ఉపయోగించడం అంత శ్రేయస్కరం కాదంటున్నారు సౌందర్య నిపుణులు.

స్క్రబ్..

స్క్రబ్ చేయడం వల్ల చర్మంపై పేరుకొన్న మృతకణాలు, మలినాలు.. తొలగిపోయి చర్మం శుభ్రపడుతుంది. అలాగే ప్రకాశవంతంగానూ కనిపిస్తుంది. అలాగని రోజూ స్క్రబ్ చేస్తే కలిగే ప్రయోజనాల కంటే హానే ఎక్కువగా ఉంటుందట! ఈ క్రమంలో చర్మం పొడిబారడం, నిర్జీవంగా మారడం, పెళుసుబారడం, ఎరుపెక్కడం.. మొదలైన లక్షణాలు కనిపిస్తే ఎక్స్‌ఫోలియేషన్‌కి సంబంధించిన ఉత్పత్తులను అధికంగా ఉపయోగిస్తున్నారని అర్థం. అందుకే స్క్రబ్‌ని వారానికి రెండు లేదా మూడుసార్లకు మించి ఉపయోగించకూడదంటున్నారు నిపుణులు.

ప్రైమర్..

మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండాలన్నా, మంచి లుక్ రావాలన్నా ప్రైమర్ తప్పనిసరిగా అప్లై చేసుకోవాల్సిందే. అయితే దీనిని రోజూ ఉపయోగించడం అంత మంచిది కాదంటున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకంటే దీనిలో ఉండే సిలికాన్ చర్మగ్రంథులను మూసుకుపోయేలా చేస్తుంది. అలాగే చర్మం పొడిబారేలా చేస్తుంది. కాబట్టి ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే దీనిని ఉపయోగించడం మంచిది. అలాగే ప్రైమర్ ఉపయోగించిన ప్రతిసారీ అది పూర్తిగా తొలగిపోయే వరకు శుభ్రం చేసుకోవడం కూడా తప్పనిసరి.

వాటర్‌ప్రూఫ్ మస్కారా..

ఐ మేకప్‌లో భాగంగా వాటర్‌ప్రూఫ్ మస్కారాను ఉపయోగిస్తున్నట్లయితే కాస్త జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే అది కనుబొమ్మల్లో ఉండే సహజసిద్ధమైన తేమని హరించడమే కాకుండా అవి పొడిబారిపోయేలా కూడా చేస్తుందట! కాబట్టి దీనిని కూడా రోజూ ఉపయోగించకూడదు. మరీ అవసరం అనుకుంటే ముందుగా సాధారణ మస్కారా ఒక కోటింగ్ అప్లై చేసుకున్న తర్వాత దాని మీద వాటర్‌ప్రూఫ్ మస్కారా అప్లై చేసుకోవచ్చు. అయితే రాత్రి పడుకొనే ముందు మాత్రం దీనిని తప్పనిసరిగా తొలగించాల్సి ఉంటుంది.

# పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం

## 6 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ

## విరాట్ కోహ్లీ అజేయ సెంచరీ

విరాట్ కోహ్లీ అజేయ సెంచరీ ( 111 బంతుల్లో 100 నాటౌట్, 7 ఫోర్లు) చెలరేగడంతో చిరకాల ప్రత్యర్థితో పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో భారత్ 6 వికెట్లతో ఘన విజయం సాధించింది.

మ్యాచ్ ఆడనుంది. ఇక తాజా ఓటమితో పాకిస్థాన్ దాదాపు టోర్నీ నుంచి నిష్క్రమించింది. అద్భుతం జరిగితే తప్ప పాక్ సెమీస్ కు చేరుకోదు. దీంతో టోర్నీకి ఆతిథ్యమిస్తూ లీగ్ దశలోనే

బంతితో గిల్ ను ఔట్ చేసి మ్యాచ్ ను మలుపుతిప్పాడు. గిల్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చి శ్రేయస్ తో కోహ్లీ చక్కగా ఆడాడు. సింగిల్, డబుల్స్ తో స్ట్రైక్ రొటేట్ చేస్తూ, స్కోరుబోర్డును



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా గ్రూపు–బిలో జరిగిన మ్యాచ్ లో సునాయసంగా గెలుపొందింది. దుబాయ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. సౌద్ షకీల్ (62) అర్థ సెంచరీతో సత్తా చాటాడు. బౌలర్లలో కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు తీశాడు. ఛేదనను భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లకు 244 పరుగులు చేసి పూర్తి చేసింది. శ్రేయస్ అయ్యర్ ( 67 బంతుల్లో 57, 5 ఫోర్లు, 1 సిక్సర్) అర్థ సెంచరీతో రాణించాడు. బౌలర్లలో షాహిన్ షా అఫ్రిదికి రెండు వికెట్లు దక్కాయి. అబ్రార్ అహ్మద్ (1/28) పొదుపుగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ లో విజయంతో భారత్ దాదాపుగా సెమీస్ కు చేరుకుంది. వచ్చేనెల 2న న్యూజిలాండ్ తో చివరి ఇంటిముఖం పట్టినట్లయ్యింది. కోహ్లీకే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ మ్యాచ్ లో సెంచరీ ద్వారా కోహ్లీ.. సచిన్ రికార్డును సమం చేశాడు. అంతర్జాతీయంగా ఒక ఫార్మాట్ లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గ్ సంయుక్తంగా రికార్డులో భాగస్వామ్యమయ్యాడు. టెస్టుల్లో సచిన్ 51 సెంచరీలు చేయగా, వన్డేల్లో కోహ్లీ 51 సెంచరీలు చేశాడు. మరో సెంచరీ చేస్తే ఈ రికార్డు పేరు కూడా తన పేరిట లిఖించుకుంటాడు. ఇక ఛేదనలో ఆరంభంలోనే భారత్ కు ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్ లో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ (20) త్వరగా వెనుదిరిగాడు. దీంతో శుభమాన్ గిల్ (46)తో కలిసి రెండో వికెట్ కు 79 పరుగులు జోడించాడు. దీంతో భారత్ కు మంచి పునాది దక్కింది. అయితే అబ్రార్ అహ్మద్ చక్కని పరుగులెత్తించాడు. కుదురుకున్న తరవాత పాక్ బౌలర్లను వీరిద్దరూ చక్కగా ఆధిపత్యం కొనసాగించారు. ఈ క్రమంలో 62 బంతుల్లో కోహ్లీ, 63 బంతుల్లో శ్రేయస్ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత శ్రేయస్ ఔటవడంతో ఒక్కసారిగా మ్యాచ్ లో ఉత్కంఠ నెలకొంది. కోహ్లీ సెంచరీ చేస్తాడా..? లేదా అనే టెన్షన్ స్టార్ట్ అయింది. హార్దిక్ పాండ్యా (8) బ్యాటింగ్ కు రావడంతో కోహ్లీ సెంచరీ కష్టమనిపించింది. అయితే అతను ఔట్ కావడం, అక్షర్ పటేల్ (3 నాటౌట్) సహకరించడంతో మ్యాచ్ ఆఖరి బంతికి బౌండరీ కొట్టి కోహ్లీ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కోహ్లీ కెరీర్ లో ఇది 82వ అంతర్జాతీయ సెంచరీ కావడం విశేషం. ఓవరాల్ గా వన్డేల్లో 51, టెస్టుల్లో 30, టీ20ల్లో ఒక సెంచరీ కోహ్లీ ఖాతాలో ఉన్నాయి. అలాగే అంతకుముందు 14వేల పరుగుల మైలురాయిని చేరుకోవడంతోపాటు 158 క్యాచ్ లతో అత్యధిక క్యాచ్ లు పట్టిన భారత ప్లేయర్ గా నిలిచాడు. మిగతా పాక్ బౌలర్లలో ఖుష్ దిల్ షాకు ఒక వికెట్ దక్కింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు కుప్పకూలింది. సౌద్ షకీల్(76 బంతుల్లో 5 ఫోర్లతో 62) హాఫ్ సెంచరీతో రాణించగా.. మహమ్మద్ రిజ్వాన్(77 బంతుల్లో 3 ఫోర్లతో 46), కుష్దిల్ షా(39 బంతుల్లో 2 సిక్స్‌లతో 38) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(3/40) మూడు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు. హార్దిక్ పాండ్యా(2/31)కు రెండు వికెట్లు దక్కాయి. పాకిస్థాన్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. ఓపెనర్ బాబర్ ఆజామ్(26 బంతుల్లో 5 ఫోర్లతో 23) మరోసారి తన వైఫల్యాన్ని కొనసాగించాడు. మంచి ఇంటెంట్‌తో బ్యాటింగ్ చేసిన బాబర్ ఆజామ్‌ను హార్దిక్ పాండ్యా కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే అక్షర్ పటేల్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో ఇమామ్ ఉల్ హక్(10) రనౌటయ్యాడు. దాంతో పాకిస్థాన్ 47 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన బాబర్ ఆజామ్, సౌద్ షకీల్ ఆచితూచి ఆడారు.టెస్ట్ తరహా బ్యాటింగ్‌తో నిదానంగా పరుగులు చేశారు. దాంతో చాలా సేపటి వరకు బౌండరీ నమోదు కాలేదు. హాఫ్ సెంచరీ ముంగిట సౌద్ షకీల్ బౌండరీలు కొట్టాడు. దాంతో అతను 63 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హాఫ్ సెంచరీ ముంగిట దూకుడుగా ఆడే ప్రయత్నం చేసిన మహమ్మద్ రిజ్వాన్‌కు ఓ లైఫ్ కూడా లభించింది. అతను ఇచ్చిన క్యాచ్‌ను హర్షిత్ రాణా నేలపాలు చేశాడు. కానీ ఆ మరుసటి ఓవర్‌లోనే అక్షర్ పటేల్ అతన్ని క్లీన్ బౌల్డ్ చేసి 104 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ వెంటనే సౌద్ షకీల్ క్యాచ్ ఇవ్వగా.. కుల్దీప్ యాదవ్ నేలపాలు చేశాడు. కానీ మరుసటి ఓవర్‌లోనే హార్దిక్ పాండ్యా అతన్ని ఔట్ చేశాడు. ఆ తర్వాత పాకిస్థాన్ వరుసగా వికెట్లు కోల్పోయింది. సల్మాన్ అఘా(19)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. తయ్యబ్ తాహిర్(4)ను జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. షాహిన్ షా అఫ్రిది(0)ని డకౌట్ చేసిన కుల్దీప్.. మరుసటి ఓవర్‌లో నసీమ్ షా(14)ను పెవిలియన్ చేర్చాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు కుష్దీల్ షా ఒంటరి పోరాటం చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతనే మూడు సిక్సర్లు నమోదు చేశాడు. 43 ఓవర్ల వరకు ఈ ఇన్నింగ్స్‌లో ఒక్క సిక్స్ నమోదు కాలేదు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో ఓ సిక్స్ బాదిన కుష్దీల్ షా.. మహమ్మద్ షమీ బౌలింగ్‌లో మరో రెండు సిక్స్‌లు కొట్టాడు. ఆఖరి ఓవర్‌లో కుష్దీల్ షాను హర్షిత్ రాణా క్యాచ్ ఔట్ చేయడంతో పాక్ ఇన్నింగ్స్ ముగిసింది.



## సచిన్ రికార్డును బద్దలు కొట్టిన కోహ్లీ

### 14వేల పరుగుల మైలురాయి చేరిక

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో 14 వేల పరుగుల మార్కును చేరుకున్నాడు. ఇన్నింగ్స్ 13వ ఓవర్లలో హారీస్ రవూఫ్ బౌలింగ్ లో ఫోర్ కొట్టి ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఈ మ్యాచ్ ముందు వరకు వన్డే కెరీర్లో 13, 985 పరుగులతో ఉన్న కోహ్లీ.. ఈ మ్యాచ్ ద్వారా అత్యంత వేగంగా 14వేల వన్డే పరుగులు చేసిన క్రికెటర్ గా రికార్డులకెక్కాడు. 14వేల క్లబ్బులో ఇప్పటివరకు కేవలం ఇద్దరు క్రికెటర్లు మాత్రమే ఉన్నారు. భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఈ క్లబ్బును ప్రారంభించగా, శ్రీలంక లెజెండరీ కెప్టెన్ కుమార సంగక్కర మాత్రమే అందులో స్థానం సంపాదించాడు. సచిన్ టెండూల్కర్ తన 350 ఇన్నింగ్స్ లో ఈ మైలురాయిన చేరుకుని అతి తక్కువ ఇన్నింగ్స్ ల్లో ఈ మైలురాయిన చేరుకున్నాడు. ఇక 378వ ఇన్నింగ్స్ లో సంగక్కర ఈ మార్కును చేరుకున్నాడు. అయితే చాలా భారీ తేడాతో ఈ రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో 14 వేల పరుగుల మార్కును చేరుకున్నాడు. ఇన్నింగ్స్ 13వ ఓవర్లలో హారీస్ రవూఫ్ బౌలింగ్ లో ఫోర్ కొట్టి ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఈ మ్యాచ్ ముందు వరకు వన్డే కెరీర్లో 13, 985 పరుగులతో ఉన్న కోహ్లీ.. ఈ మ్యాచ్ ద్వారా అత్యంత వేగంగా 14వేల వన్డే పరుగులు చేసిన క్రికెటర్ గా రికార్డులకెక్కాడు. 14వేల క్లబ్బులో ఇప్పటివరకు కేవలం ఇద్దరు క్రికెటర్లు మాత్రమే ఉన్నారు. భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఈ క్లబ్బును ప్రారంభించగా, శ్రీలంక లెజెండరీ కెప్టెన్ కుమార సంగక్కర మాత్రమే అందులో స్థానం సంపాదించాడు. సచిన్ టెండూల్కర్ తన 350 ఇన్నింగ్స్ లో ఈ మైలురాయిన చేరుకుని అతి తక్కువ ఇన్నింగ్స్ ల్లో ఈ మైలురాయిన చేరుకున్నాడు. ఇక 378వ ఇన్నింగ్స్ లో సంగక్కర ఈ మార్కును చేరుకున్నాడు. అయితే చాలా భారీ తేడాతో ఈ రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. వన్డేల్లో రెండో అత్యధిక పరుగులు సాధించిన క్రికెటర్ రికార్డుపైనా కోహ్లీ కన్నేశాడు. కోహ్లీ కంటే సచిన్ (18,426 రన్స్ ), సంగక్కర్ (14, 234 పరుగులు) మాత్రమే ముందున్నారు. మెగాటోర్నీలో ఇదే తరహా ఆటతీరు కొనసాగిస్తే, సంగక్కరను అధిగమించి టాప్-2లో కోహ్లీ నిలిచే అవకాశముంది. అయితే కెరీర్ చరమాంకంలో పడటతోపాటు , టీమిండియా అంతగా వన్డేలు ఆడ లేక పోతుండడంతో కోహ్లీ సచిన్ రికార్డును బద్దలు కొట్టే అవకాశాలు దాదాపుగా లేవని తెలుస్తోంది. అయితే వన్డేల్లో 50 సెంచరీలతో అత్యధిక సెంచరీలు చేసిన క్రికెటర్ గా కోహ్లీ.. సచిన్ రికార్డు (49)ని ఇప్పటికే బద్దలు కొట్టిన సంగతి తెలిసిందే.

## 54 కోట్లకు చేరిన వ్యూయర్‌షిప్

### భారీ స్థాయిలో వ్యూస్ తో జియో హాట్ స్టార్ కొత్త రికార్డు

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న మ్యాచ్ రికార్డులకు వేదికగా మారింది. దుబాయ్ వేదికగా జరుగుతున్న మ్యాచ్ ను డిజిటల్ స్ట్రీమింగ్ లో రికార్డు స్థాయిలో వీక్షించడంతో సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. ఇండియా %జం% పాకిస్తాన్ మ్యాచ్ జియో హాట్‌స్టార్ ప్లాట్‌ఫామ్‌లో 53




కోట్ల వ్యూయర్‌షిప్ సాధించింది. 33వ ఓవర్ లో 53.3 కోట్లు (533 మిలియన్లు) దాయాదుల పోరును చూశారు. ఇటీవల రిలయన్స్ కు చెందిన జియో సినిమా, డిస్నీకి చెందిన హాట్ స్టార్ విలీనం కావడం తెలిసిందే. దాంతో భారీ స్థాయిలో వ్యూస్ తో జియో హాట్ స్టార్ కొత్త రికార్డులు నెలకొల్పింది. 34వ ఓవర్లో మ్యాచ్ లైవ్ వ్యూయర్‌షిప్ 54 కోట్లకు చేరింది. ఆ తరువాత 41వ ఓవర్లో ఏకంగా 58.5 కోట్ల వ్యూయర్ షిప్ నమోదైంది. 2017లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ వ్యూయర్స్‌ను సైతం అప్పట్లో రికార్డు అయింది. భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన ఆ మ్యాచ్ దాదాపు 40 కోట్ల (400 మిలియన్లు) వ్యూయర్ షిప్ దక్కించుకుంది. ఓవరాల్ సిరీస్ లో ఇతర మ్యాచ్ కు అధికంగా 32.4 కోట్ల (324 మిలియన్లు) లైవ్ వ్యూస్ వచ్చాయి. 2011 ప్రపంచ కప్ సెమీఫైనల్ మ్యాచ్ ఇప్పటివరకూ అధికంగా వ్యూయర్ షిప్ ఉన్న మ్యాచ్ గా ఉండేది. భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన ఆ మ్యాచ్ కు 49.5 కోట్ల (495 మిలియన్లు) వ్యూస్ వచ్చాయి. వాస్తవానికి ఆ మ్యాచ్ గతంలో ఎన్నడూ లేని రీతిలో వ్యూయర్ షిప్ తో నెంబర్ వన్ గా ఉండేది. తాజాగా దుబాయ్ లో జరుగుతున్న మ్యాచ్ 56.5 కోట్ల వ్యూయర్ షిప్ సొంతం చేసుకుంది. 2021లో జరిగిన ఇండియా, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ సైతం 10.3 కోట్ల (103 మిలియన్లు) వ్యూస్ తో టెస్టుల్లో అత్యధిక వ్యూయర్ షిప్ లలో ఒకటిగా నిలిచింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో గ్రూపు–బిలో భాగంగా దుబాయ్ లో జరుగుతన్న మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 49.4 ఓవర్లలో 241 రన్స్ కు ఆలౌటైంది. ఛేజింగ్ లో భారత బ్యాటర్లు రాణించారు. వేగంగా ఆడే క్రమంలో రోహిత్ శర్మ 20 ఔట్ కాగా, మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ (46, 52 బంతుల్లో 7 ఫోర్లు) రాణించాడు. వన్ డౌన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఛేజింగ్ లో తనకు తిరుగులేదని మరోసారి నిరూపించాడు. విరాట్ కోహ్లీ 14వేల వన్డే పరుగుల క్లబ్ లో చేరాడు. శ్రేయస్ అయ్యర్ హాఫ్ సెంచరీ సాధించాడు. టోర్నీలో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. అంతకు ముందు 158 క్యాచ్ లతో వన్డేల్లో అత్యధిక క్యాచులు పట్టిన భారత ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. అజారుద్దీన్ (156) ను కోహ్లీ అదిగమించాడు.

## హార్దిక్ పాండ్యా కొత్త గర్ల్‌ఫ్రెండ్ ప్రత్యక్షం

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య తొలి మ్యాచ్ జరిగింది. అత్యంత ఉత్కంఠ కలిగిన ఈ మ్యాచ్‌లో కొన్ని ఆసక్తికర సన్నివేశాలు కనిపించాయి. వాటిలో హార్దిక్ పాండ్యా కొత్త ప్రియురాలు కనిపించింది. ఆమె ఫొటో వైరల్‌గా మారింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న నటాషా స్టాంకోవిక్‌కు గతేడాది హార్దిక్ పాండ్యా విడాకులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు రావడంతో విడిపోయారు. హార్దిక్ నుంచి ఆమె భారీగా భరణం పొందారనే వార్తలు వైరల్‌గా మారాయి. అయితే ఆమెకు విడాకులు ఇవ్వడం వెనుక ఒకరు ఉన్నారనే వార్తలు వచ్చాయి. ఒకరితో ప్రేమలో ఉన్నాడని.. ఆమె కారణంగా హార్దిక్ పాండ్యాకు నటాషా విడాకులు ఇచ్చిందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లో ఒక యువతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్టాండ్స్‌లో నిలబడిన ఆమెపైనే కెమెరా కళ్లు పడ్డాయి. ఆమెవరో తెలుసా? హార్దిక్ పాండ్యా ప్రేమిస్తున్న జాస్మిన్ బ్రిటన్‌కు చెందిన ప్రముఖ గాయని. ఇంగ్లీష్, పంజాబీ, హిందీ భాషలలో జాస్మిన్ కొన్ని పాటలు పాడారు. 2017లో జాక్ నైట్‌తో కలిసి చేసిన 'బామ్ డిగ్గీ' అనే ఆల్బమ్‌తో విశేష గుర్తింపు పొందింది. 2010లో జాస్మిన్ 'ది ఓన్లీ వే ఈజ్ ఎసెక్స్' అనే రియాలిటీ టీవీ సిరీస్‌లో కనిపించారు. అనంతరం టీవీ పరిశ్రమలో జాస్మిన్ కొనసాగుతున్నారు. 2014 ఫిబ్రవరిలో యూట్యూబ్ ఛానెల్‌ను కూడా ప్రారంభించింది. దమ్ డీ డీ దమ్, గర్ల్ లైక్ మీ, గో డౌన్, బోమ్ డిగ్గీ వంటి పాటలు జాస్మిన్‌కు పాపులారిటీని తీసుకొచ్చాయి.



## గాయంతో మైదానం వీడిన మహమ్మద్ షమీ!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా పాకిస్థాన్‌తో జరుగుతున్న హైఓల్టేజ్ మ్యాచ్ సందర్భంగా టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. మ్యాచ్ ఆరంభంలోనే టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ మైదానం వీడాడు. అతని చీల మండ గాయం మళ్లీ తిరగబెట్టినట్లు తెలుస్తోంది. తొలి స్పెల్‌లో మూడు ఓవర్లు మాత్రమే వేసిన మహమ్మద్ షమీ 13 పరుగులు ఇచ్చాడు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో నాలుగో బంతి వేసిన అనంతరం షమీ నొప్పితో బాధపడ్డాడు. దాంతో మైదానంలోకి ఫిజియోలు రాగా.. చీల మండ ప్రదేశంలో నొప్పిగా ఉన్నట్లు వారికి షమీ సూచించాడు. ఈ ఓవర్‌ను పూర్తి చేసిన అనంతరం షమీ నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయాడు. మహమ్మద్ షమీ చీల మండ గాయంతోనే దాదాపు 15 నెలల పాటు భారత జట్టుకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో చివరిసారిగా ఆడిన అతను అనంతరం చీల మండ గాయానికి శస్త్ర చికిత్స తీసుకున్నాడు. పూర్తిగా కోలుకొని మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించాడు. ఇటీవలే ఇంగ్లండ్‌తో జరిగిన టీ20తో సిరీస్‌తోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 5 వికెట్లు తీసి సత్తా చాటాడు. దాంతో షమీ ఫామ్‌లోకి వచ్చాడని అంతా అనుకున్నారు. పాకిస్థాన్‌తో బిగ్ మ్యాచ్‌లోనూ అదే తరహాలో చెలరేగుతాడని భావించారు. అందుకు తగ్గట్లుగానే షమీ ఫస్ట్ స్పెల్‌లో కట్టడిగా బౌలింగ్ చేశాడు. తొలి ఓవర్‌లో ఐదు వైడ్స్ వేసినా.. తర్వాతి రెండు ఓవర్లలో లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేశాడు. కానీ గాయం తిరగబెట్టడంతో అసౌకర్యానికి గురైన అతను మైదానం వీడాడు. దాంతో షమీ మళ్లీ మైదానంలోకి వస్తాడా? బౌలింగ్ చేస్తాడా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. షమీ స్థానంలో బౌలింగ్ చేసిన హార్దిక్ పాండ్యా టీమిండియాకు శుభారంభం అందించాడు. దూకుడుగా ఆడుతున్న బాబర్ ఆజామ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు.



ఒకవేళ షమీ గాయం తీవ్రమైతే మాత్రం టీమిండియాకు ఎదురు దెబ్బే. ఇప్పటికే వెన్ను గాయంతో జస్‌ప్రీత్ బుమ్రా ఈ టోర్నీ మొత్తానికి దూరమైన విషయం తెలిసిందే.



**మజాకా ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే క్లీన్ ఎంటర్‌టైనర్. మజాకాతో నా కెరీర్ హయ్యస్ట్ నెంబర్స్ వస్తాయనే నమ్మకం వుంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సందీప్ కిషన్**




ఎక్స్‌పీరియన్స్ మజాకా మాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ – సందీప్ కిషన్, త్రినాధ రావు నక్కిన, రాజేష్ దండా, ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ 'మజాకా' ట్రైలర్ లాంచ్ పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ చిత్రం 'మజాకా' ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ధమాక బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఎంటర్ టైనింగ్ అండ్ ఎంగేజింగ్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ మాస్ ఎంటర్‌టైనర్ ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు, బాలాజీ గుత్తా సహ నిర్మాత. మేకర్స్ ఈ మూవీ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

## "వీలైక్ మేకప్ మరియు హెయిర్ అకాడమీ" బ్యూటీ ప్రొఫెషనల్స్ యొక్క భవిష్యత్తును రూపుదిద్దడానికి మార్గదర్శి

**బ్యూటీ ఎడ్యుకేషన్ మరియు ట్రైనింగ్ లో కొత్త శకానికి నాంది పలుకుతూ యూసుఫ్‌గూడ లోని వీలైక్ మేకప్ అండ్ హెయిర్ అకాడమీ బ్రైడల్, మేకప్, హెయిర్ స్టైలింగ్, కాస్మోటాలజీ, స్కిన్‌కేర్ మరియు వెల్‌నెస్‌లో నైపుణ్యం పైన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమం లో వీలైక్అకాడమీ డైరెక్టర్ ముమైత్ ఖాన్ తో పాటు కో ఫౌండర్స్ కెయిత్, జావేద్, ఆర్టిస్టులు జ్యోతి, అక్స ఖాన్, సింగర్ రోల్ రైడా, డ్యాన్స్ మాస్టర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.**




ఇప్పటి తరంతో పాటు తదుపరి తరం నిపుణులను ప్రోత్సహించడానికి, సమగ్ర పాఠ్యప్రణాళిక, అత్యాధునిక సౌకర్యాలు మరియు పరిశ్రమ–ప్రముఖ బోధకుల బృందంతో, వీలైక్ సాంకేతిక నైపుణ్యం మరియు సృజనాత్మక విశ్వాసంతో విద్యార్థులను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. బ్యూటీ పరిశ్రమపై మక్కువ ఉన్న వ్యక్తులను ప్రేరేపించడం మరియు వారికి అవగాహన కల్పించడం బ్రైడల్ & హెయిర్ మేకప్ ట్రైనింగ్ ప్రాధాన్యం గా ప్రపంచం స్థాయి లో ట్రెయిన్డ్ స్పెషలిస్ట్ గా తయారు చేయడం మా లక్ష్యం అని వీలైక్ మేకప్ మరియు హెయిర్ అకాడమీ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ముమైత్ ఖాన్ అన్నారు. ప్రయోగాత్మక శిక్షణ, వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వం మరియు తాజా పరిశ్రమ పోకడలను బహిర్గతం చేయడం ద్వారా, మా విద్యార్థులు వారి అభిరుచిని అభివృద్ధి చెందుతున్న కెరీర్ లుగా మార్చడంలో మేము సహాయపడగలమని మేము విశ్వసిస్తున్నాము అని వీలైక్ కో ఫౌండర్స్ కెయిత్, జావేద్ లు తెలిపారు.

అకాడమీ అధునాతన బ్రైడల్ హెయిర్ & మేకప్ కోర్సులు, హెయిర్‌స్టైలింగ్ పద్ధతులు, మేకప్ ఆర్టిస్ట్రీ, చర్మ సంరక్షణ చికిత్సలు మరియు నెయిల్ టెక్నాలజీతో సహా అనేక రకాల ప్రొఫెషనల్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ప్రతి ప్రోగ్రామ్ ఆవిష్కరణ మరియు సృజనాత్మకతను పెంపొందించేటప్పుడు ప్రస్తుత పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడింది. వాస్తవ–ప్రపంచ సెలూన్ అనుభవాలను అనుకరిస్తూ, పోటీ మార్కెట్ లో రాణించడానికి వారిని సిద్ధం చేసే అభ్యాస వాతావరణం నుండి విద్యార్థులు ప్రయోజనం పొందుతారు. అకడమిక్ ఆఫర్‌ల తో పాటు, వీలైక్ మేకప్ మరియు హెయిర్ అకాడమీ సహాయక మరియు కలుపుకొని నేర్చుకునే సంఘాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. సంస్థ వైవిధ్యానికి విలువనిస్తుంది మరియు విద్యార్థులందరూ తమ విశిష్టమైన కళాత్మక దృక్పథాలను వ్యక్తీకరించడానికి శక్తివంతంగా భావించే వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి చేస్తుంది.

## 'సారంగపాణి జాతకం' సమ్మర్ రిలీజ్ కి సిద్ధం

**సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ వినోదాత్మక చిత్రాలకి పేరొందిన శ్రీదేవి మూవీస్ పతాకంపై మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన పూర్తి నిడివి హాస్య చిత్రం 'సారంగపాణి జాతకం' వేసవి సెలవుల్లో నవ్వులు పంచడానికి సిద్ధంగా ఉంది.**

ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ చిత్రం నుండి ఇటీవల విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్ లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత భారీ అంచనాల మధ్య మోహనకృష్ణ ఇంద్రగంటి, శ్రీదేవి మూవీస్ కలయికలో మూడో చిత్రంగా విడుదలవ్వనున్న 'సారంగ పాణి జాతకం' గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... " వేసవి సెలవుల్లో కుటుంబమంతా కలిసి వెళ్ళి చూసే పరిపూర్ణ హాస్యరస చిత్రం మా 'సారంగ పాణి జాతకం'. మా దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. ఇటీవల విడుదలైన టీజర్ లో ప్రేక్షకులకు మా సారంగపాణి ప్రపంచం ఎలా ఉంటుందో పరిచయం చేసాం. సినిమా చిత్రీకరణ, డబ్బింగ్ కార్యక్రమాలు సైతం పూర్తయ్యి పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? లేదా చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇస్తూనే ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. ఆద్యంతం కట్టిపడేస్తూనే, వచ్చే ఎండలకి సాంత్వనలా అందరినీ అలరిస్తుందీ సినిమా" అని అన్నారు.

## టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న సోనుధి ఫిల్మ్ ఫ్యాక్టరీ...

టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు మరో నూతన నిర్మాణ సంస్థ భారీఎత్తున సినిమాలను నిర్మించటానికి సన్నద్ధం అవుతుంది. సోనుధి ప్రొడక్షన్



నెంబర్ 1 పేరుతో మార్చి 2 వ తేది 11.20 నిమిషాలకు ఆదివారం తమ మొదటి సినిమాను ప్రారంభిస్తున్నామని తెలియచేశారు. ఈ సందర్భంగా సోనుధి ఫిల్మ్ ఫ్యాక్టరీ సంస్థ అధినేత ప్రముఖ వ్యాపారస్థులు, రాజకీయ నాయకులు ఆర్.యు రెడ్డి మాట్లాడుతూ– " సోనుధి అంటే లక్ష్మీనరసింహ స్వామి సహస్ర నామంలోని ఒక నామం పేరు సోనుధి. మా మొదటి ప్రయత్నంగా యంగ్ టాలెంటెడ్ దర్శకులు కిట్టి కిరణ్, లక్ష్మీ చైతన్యల ద్వయాన్ని దర్శకులుగా మా బ్యానర్ నుండి పరిచయం చేయటం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. 2025లో అనేక సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వటానికి మా వంతు ప్రయత్నం మేము చేస్తాం. చిత్ర ప్రారంభంరోజున నటీనటులు, టెక్నీషియన్ల వివరాలు తెలియచేస్తాం" అన్నారు.

## "విద్రోహి" ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్

రవి ప్రకాష్, శివకుమార్, చరిష్మా శ్రీకర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "విద్రోహి". ఈ చిత్రాన్ని విజ్జన వెంకట సుబ్రహ్మణ్యం, పప్పుల కనకదుర్గారావు నిర్మిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో వీఎస్ వీ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా హీరో శ్రీకాంత్ విద్రోహి సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ – విద్రోహి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. నిర్మాత దుర్గారావు, దర్శకుడు వీఎస్ వి కి ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఈ సినిమాలో రవి ప్రకాష్ పోలీస్ ఆఫీసర్ గా నటిస్తున్నారు. ఆయన నాకు మంచి మిత్రుడు. టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్. ఈ సినిమా స్టోరీ నాకు తెలుసు. చాలా మంచి మూవీ అవుతుంది. ఈ సందర్భంగా విద్రోహి సినిమా టీమ్ అందరికీ అల్ ది బెస్ట్ . అన్నారు.యాక్టర్ రవిప్రకాష్ మాట్లాడుతూ – మేము అడగగానే పెద్ద మనసుతో మా విద్రోహి సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ చేసిన శ్రీకాంత్ గారికి థ్యాంక్స్. ఈ మూవీ ఒక డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. ఈ మూవీలో నేను పోలీస్ ఆఫీసర్ గా నటించాను. త్వరలోనే విద్రోహి చిత్రంతో మీ ముందుకు వస్తున్నాం. మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.యాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ – మా విద్రోహి ఫస్ట్ లుక్ పోస్టర్ హీరో శ్రీకాంత్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ మూవీలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేశాను. మా ప్రొడ్యూసర్ దుర్గారావు గారికి, మా డైరెక్టర్ వీఎస్ వీ గారికి ఫస్ట్ మూవీ ఇది. విద్రోహి సినిమా త్వరలోనే రిలీజ్ కు వస్తోంది. మీరంతా థియేటర్స్ లో చూసి ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.ప్రొడ్యూసర్ పప్పుల కనకదుర్గారావు మాట్లాడుతూ – మా విద్రోహి ఫస్ట్ లుక్ పోస్టర్ హీరో శ్రీకాంత్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఏప్రిల్ లో మా సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. మంచి సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ గా విద్రోహి సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు.



దర్శకుడు వీఎస్ వి మాట్లాడుతూ – మా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ చేసిన హీరో శ్రీకాంత్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. మా మూవీలో రవిప్రకాష్, శివ కుమార్ బాగా నటించారు. ప్రతి క్యారెక్టర్ ఆకట్టుకునేలా ఉంటుంది. ఇప్పటిదాకా రాని సరికొత్త పాయింట్ తో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ గా విద్రోహి సినిమాను రూపొందించాను. ఏప్రిల్ లో మా మూవీని రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.

# మార్చి 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న నారి

ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా "నారి". మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే కాన్సెప్ట్ తో దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. "నారి" సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ – మహిళల గురించి ఒక మంచి కథతో "నారి" సినిమాను రూపొందించినట్లు ట్రైలర్ తో తెలుస్తోంది. ట్రైలర్ చాలా బాగుంది. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరం. ఆమని గారు మావిచిగురు, శుభలగ్నం లాంటి మూవీస్ తో తెలుగు ప్రేక్షకులకు గుర్తుండిపోయారు. అలాగే మా సంస్థలో ఎంసీఏ, శ్రీనివాస కల్యాణం మూవీస్ లో నటించారు. "నారి" సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని ఈ టీమ్ కు సజెస్ట్ చేస్తున్నా. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. నటి ఆమని మాట్లాడుతూ – ఈ రోజు మా "నారి" సినిమా ట్రైలర్ దిల్ రాజు గారి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. వాళ్ల బ్యానర్ లో నేను శ్రీనివాస కల్యాణం, ఎంసీఏ మూవీస్ చేశాను. అప్పటి నుంచి బిజీగానే ఉంటున్నాను. వారి బ్యానర్ లో మరిన్ని మూవీస్ చేయాలని అనుకుంటున్నా. "నారి" సినిమా మహిళల గొప్పదనం చెప్పేలా మా దర్శకుడు సూర్య వంటిపల్లి రూపొందించారు. ఈ మూవీలో ఇంతమంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన సూర్య గారికి థ్యాంక్స్. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమిది. మహిళ జీవితంలో పుట్టినప్పటినుంచి అన్నీ కష్టాలే. అది అర్థం చేసుకున్న వాళ్లు కొద్దిమందే ఉంటారు. ఈరోజు సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల్ని ప్రశ్నిస్తుందీ మూవీ. నేను ఈ క్యారెక్టర్ లో ఎంతో ఇన్వాల్వ్ అయి నటించాను. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న రిలీజ్ అవుతున్న మా "నారి" సినిమాను మీరంతా థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.దర్శకుడు సూర్య వంటిపల్లి మాట్లాడుతూ – మా "నారి" సినిమా ట్రైలర్ రిలీజ్ కోసం అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ దిల్ రాజు గారికి థ్యాంక్స్. ఆయన ఎంతో బిజీగా ఉన్నా, టీమ్ తీసుకుని మా ఈవెంట్ కు రావడం సంతోషంగా ఉంది. మహిళలకు రక్షణ కావాలి, మహిళల్ని గౌరవించాలి అనే కాన్సెప్ట్ తో "నారి" సినిమాను రూపొందించాను. మా మూవీలో ఒక మహిళ జీవితాన్ని మూడు దశల్లో చూపిస్తున్నాం. 13-20 ఏళ్ల వయసున్న ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు థియేటర్స్ కు తీసుకెళ్లి మా మూవీ చూపించాలని కోరుతున్నా. "నారి" లాంటి మూవీ చేశానని నా జీవితంలో గర్వంగా చెప్పుకోగలను. అలాంటి మంచి చిత్రమిది. మా ప్రమోషనల్ కంటెంట్ చూసి "నారి" సినిమాకు సపోర్ట్ చేయండి. ఎందుకంటే మా సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లేది మీడియా మిత్రులే. ఆడు మగాడ్రా, నిశిలో శశిలా సాంగ్స్ హిట్ అయ్యాయి. ఈ సినిమాలోని ప్రధాన పాత్రకు ఆమని గారిని తప్ప మరొకరిని ఊహించుకోలేకపోయాం.



అద్భుతమైన నటి ఆమని గారు. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న మా మూవీని రిలీజ్ కు తీసుకొస్తున్నాం. మీరంతా తప్పకుండా థియేటర్స్ లో చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు. నిర్మాత శ్రీమతి శశి వంటిపల్లి మాట్లాడుతూ – మా "నారి" సినిమా ట్రైలర్ రిలీజ్ కోసం అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ దిల్ రాజు గారికి థ్యాంక్స్. మా ఈవెంట్ కు వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. "నారి" సినిమా మహిళల కోసం చేసిన మూవీ. అయితే ప్రేక్షకులంతా సకుటుంబంగా చూసేలా ఉంటుంది. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న థియేటర్స్ లో రిలీజ్ అవుతున్న "నారి" సినిమాకు మీరు ఇచ్చే రెస్పాన్స్ కోసం వేచి చూస్తున్నాం. అన్నారు. నటి మౌనిక రెడ్డి మాట్లాడుతూ – మా "నారి" సినిమా ట్రైలర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఎంతో శ్రమకోర్చి మా డైరెక్టర్ సూర్య గారు ఈ సినిమా రూపొందించారు. మహిళల గొప్పదనం, ప్రస్తుతం వారు ఈ సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యను ఎంతో చక్కగా ఈ మూవీలో మా డైరెక్టర్ గారు తెరకెక్కించారు. థియేటర్స్ లో మా మూవీని చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

**వాతావరణ పరిరక్షణపై సామాజిక సందేశాన్ని ఇస్తూ ఆదిత్య ఓం చేసిన చిత్రం 'బంధీ'. రఘు తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గల్లీ సినిమా బ్యానర్‌పై నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రాన్ని పలు అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించారు. ప్రతిష్టాత్మక చలన చిత్రోత్సవాలలో బంధీ చిత్రానికి అనేక ప్రశంసలు దక్కాయి. భారతదేశపు మొట్టమొదటి పర్యావరణ నేపథ్యంతో కూడిన థ్రిల్లర్‌గా బంధీ రికార్డు క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో ఆదిత్య ఓం పాత్ర ఎదుర్కొనే పరిస్థితులు, వాతావరణ సమస్యలపై పోరాడే తీరు అద్భుతంగా ఉండబోతోంది..**

## ఫిబ్రవరి 28న రానున్న ఆదిత్య ఓం 'బంధీ'



భారతదేశంతో పాటు ఇతర విదేశాల్లోని అనేక అటవీ ప్రాంతంలో రియల్ లొకేషన్స్ మధ్య బంధీ చిత్రాన్ని తెరకెక్కించారు. అద్భుతమైన విజువల్స్‌ను ఈ చిత్రంలో చూడబోతోన్నాం. పర్యావరణ ప్రేమికులందరినీ కదిలించేలా ఈ చిత్రం ఉండనుంది. ఎంతో డెడికేటెడ్ యాక్టర్ అయిన ఆదిత్య ఓం బంధీ చిత్రంలో ఎన్నో రియల్ స్టంట్స్ చేశారు. అటవీ ప్రాంతంలో అనేక ఛాలెంజ్‌లు ఎదుర్కొంటూ అద్భుతంగా నటించారు. ఈ మూవీని ఇక ఆడియెన్స్ ముందుకు తీసుకు రావాలని మేకర్లు నిర్ణయించుకున్నారు. ఫిబ్రవరి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు.

ఈ మూవీ కోసం మేకర్లు ఓ వ్యూహాన్ని రచించారు. ముందుగా ఈ చిత్రాన్ని కొన్ని పరిమిత స్క్రీన్లలో రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఆ తరువాత ప్రేక్షకుల రెస్పాన్స్‌ను బట్టి.. స్క్రీన్‌లు, షోలు పెంచుకుంటూ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. నిర్మాతలు వెంకటేశ్వర్ రావు దగ్గు, రఘు తిరుమల ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం NGOలు, సామాజిక సంస్థలతో కలిసి ప్రమోషన్స్ చేస్తున్నారు. టీజర్, ట్రైలర్‌లకు మంచి ఆదరణ లభించడంతో సినిమా విడుదలపై మరింత ఉత్కంఠ నెలకొంది. బంధీ చిత్రాన్ని ఫిబ్రవరి 28న గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్లు సిద్దంగా ఉన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756